


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

# కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

సోమవారం 18 మార్చి 2024 10పేజీలు





## భూ కబ్జాదారులపై

# జిల్లా పోలీసుల ఉక్కుపాదం

- ఒకే రోజు ముగ్గురి రిమాండ్
- కబ్జాదారుల గుండెల్లో గుబులు రేకెత్తిస్తున్న పోలీసులు
- కబ్జాలపై ఫిర్యాదు చేయాలని ప్రజలకు పిలుపు
- రాజకీయాల ముసుగులో భూ దందాలపై ప్రత్యేక నజర్..





**సూర్య రాజన్న సిరిసిల్ల**

రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీసులు భూ కబ్జాదారులపై ఉక్కు పాదం మోపుతున్నారు. భూములను కబ్జా చేయడమే కాకుండా, అక్రమ రిజిస్ట్రేషన్లు చేసుకొని అమాయకులను మోసగిస్తున్న వారిపై ప్రత్యేక నజర్ పెడుతున్నారు. ఆదివారం ఒక్క రోజే ముగ్గురిని అరెస్టు చేసి రిమాండ్కు తరలించడం ద్వారా భూ కబ్జాదారులకు హెచ్చరికలు జారీ చేశారు. ప్రజలు ఫిర్యాదు చేయడమే తడవుగా విచారణలు చేపట్టి అరె స్టుల పర్వం కొనసాగిస్తున్నారు బాధితులకు ఊరట కలిగించేలా చర్యలు చేపట్టి భరోసాని స్తున్నారు. భూ కబ్జాల విషయమై ఫిర్యాదు చేసేందుకు ముందు వెనుక ఆలోచించే ప్రజలు ధైర్యంగా పోలీస్ స్టేషన్ల మెట్లు ఎక్కుతున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన ప్రారంభమైన తర్వాత రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధికారులతో (మిగతా 2లో)

# కోడ్ కూసింది..

# ఉల్లంఘిస్తే కఠిన చర్యలు..



- పోస్టర్లు, ఫ్లెక్సీలు తొలగింపు..
- సరిహద్దులలో చెక్‌పోస్ట్‌లు.. విస్తృత తనిఖీలు..




**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

దేశవ్యాప్తంగా పార్లమెంట్ ఎన్నికలతో పాటు పలు రాష్ట్రాలలో అసెంబ్లీ ఎన్నికలకు రాష్ట్ర ఎన్నికల సంఘం శనివారం షెడ్యూల్ ప్రకటించడంతో దేశవ్యాప్తంగా మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులోకి వచ్చింది. సజావుగా, స్వేచ్ఛాయుతంగా ఎన్నికల (మిగతా 2లో)


## లారీని ద్విచక్రవాహనం ఢీకొని ముగ్గురు వ్యక్తులు మృతి

**సూర్య, కోరుట్ల**

కోరుట్ల మండలంలోని వెంకటాపూర్ గ్రామ సమీపంలో ఆగిఉన్న లారీని ద్విచక్రవాహనం ఢీకొనడంతో ముగ్గురు వ్యక్తులు మృతి చెందిన ఘటన ఆదివారం ఉదయం చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం వెంకటాపూర్ గ్రామం వద్ద ఆగి ఉన్న లారీని జగిత్యాల నుండి కోరుట్ల వైపు వస్తున్న ద్విచక్ర వాహనం ఢీకొనడంతో ద్విచక్రవాహనంపై ఉన్న వేణు, వెంకటేష్, శ్రీకాంత్‌లు మృతిచెందారు. విషయం తెలిసిన పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.









## 'సుడా' చైర్మన్‌గా కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

శాతవాహన అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (సుడా) చైర్మన్‌గా సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి నియమితులయ్యారు. శనివారం రాష్ట్ర ప్రభుత్వం పలు కార్పొరేషన్ల చైర్మన్లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో నరేందర్రెడ్డి కరీంనగర్ టికెట్ ఆశించారు.

## నేడు జగిత్యాలకు రానున్న

# ప్రధాని మోడీ

- ఏర్పాట్లు పూర్తి చేసిన పార్టీ శ్రేణులు
- భారీ బందోబస్తు ఏర్పాట్లు చేపట్టిన పోలీసులు

**సూర్య జగిత్యాల**



జగిత్యాలలో సోమవారం జరిగే ప్రధానమంత్రి పర్యటనకు పార్టీ శ్రేణులు ఏర్పాట్లు పూర్తి చేశారు. నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్, జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డా. బొగ శ్రావణిలు ఆదివారం జగిత్యాల గీత విద్యాలయం మైదానంలో సభ వేదిక, ఇతర ఏర్పాట్లను (మిగతా 2లో)





# భూకబ్జాదారులపై జిల్లా పోలీసుల ఉక్కు పాదం

**(మొదటి పేజి తరువాయి)**

సమీక్ష నిర్వహించిన సందర్భంగా జిల్లాలో భూ కబ్జాదారుల పై దృష్టి సారించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. 2014 ముందు ప్రభుత్వ భూములుగా ఉండి ప్రస్తుతం ఇతరులపై పట్టాలైన భూములను గుర్తించాలని అధికారులను ఆదేశించారు. మరోవైపు గతంలో అధికార పార్టీలో ఉండి యదేచ్ఛగా కబ్జాలకు పాల్పడిన వారిపై కూడా చర్యలు తీసుకోవాలని పరోక్షంగా జిల్లా అధికారులకు సూచించారు. ఈ నేపథ్యంలో పోలీసులు భూకబ్జాలపై ప్రత్యేక దృష్టి సారించారు. బాధితుల ఫిర్యాదు మేరకు విచారణలు చేపట్టి, నిజమని తేలితే కేసులు నమోదు చేసి రిమాండ్ కు తరలిస్తున్నారు. ఈ కోవలోనే ఆదివారం రాజన్న సిరిసిల్ల జిల్లాలో బాధితుల ఫిర్యాదు మేరకు ముగ్గురిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా తంగేళ్లపల్లి మండలంలో అక్రమ రిజిస్ట్రేషన్ చేసుకుని భూ హక్కు దారులను ఇబ్బందులు పెట్టడమే కాకుండా, డబ్బులు డిమాండ్ చేస్తున్నారన్న అభియోగంపై తంగళ్ళపల్లి మాజీ ఉపసర్పంచ్ బిఆర్ఎస్ నాయకుడు పెద్దూరు తిరుపతిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు. పోలీసుల విచారణలో పెద్దూరు తిరుపతిపై అనేక బెదిరింపు, భూకబ్జా కేసులు ఉన్నట్టు తేలిందని డి.ఎస్.పి చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. మరోవైపు తంగళ్ళపల్లి మండలంలోని గట్టుపల్లి భీముని అనే మహిళా పేరుతో ఉన్న భూమిని ధరణి సమయంలో తంగళ్లపల్లి ఎంపిటిసి కోడి అంతయ్య అనే వ్యక్తి తన పేరున రిజిస్ట్రేషన్ చేసుకుని, భూమిని ఖాళీ చేయాలని బెదిరించడంతోపాటు ,భూమి లోకి అక్రమంగా ప్రవేశించి కులం పేరుతో దూషించడాని తంగళ్ళపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు అందింది. ఫిర్యాదుపై విచారణ చేపట్టిన పోలీసులు అంతయ్యపై కేసు నమోదు రిమాండ్కు తరలించినట్టు సిరిసిల్ల డిఎస్పి చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. తప్పుడు రిజిస్ట్రేషన్లు చేసుకున్న వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని,ఎవరైనా బాధితులు ఉంటే పోలీసులను నేరుగా సంప్రదించాలని డి.ఎస్.పి కోరారు.అమ్మిన భూమిని పూర్తిగా రిజిస్ట్రేషన్ చేయకుండా చంపుతానని బెదిరిస్తున్నాడన్న అభియోగంపై సిరిసిల్ల పట్టణానికి చెందిన రెడ్డవేని గోపి అనే వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్కు తరలించినట్లు వేములవాడ డి.ఎస్.పి నాగేంద్ర చారి తెలిపారు. సిరిసిల్ల పట్టణానికి చెందిన ఓటకారి సాయిలు అనే వ్యక్తికి 2019లో రెడ్డి బోయిన గోపి వేములవాడ మండలం సంక పెల్లి శివారులో 43 గుంటల భూమిని అమ్మి, 23 గుంటల భూమిని మాత్రమే రిజిస్ట్రేషన్ చేశాడని, మిగిలిన 19 భూమిని రిజిస్ట్రేషన్ చేయమని అడిగితే చంపుతానని బెదిరించారని ఫిర్యాదు అందినట్టు వేములవాడ డిఎస్పీ తెలిపారు. కాగా భూ కబ్జాలు, అక్రమ రిజిస్ట్రేషన్లు, బెదిరింపుల కేసులలో ఒకే రోజు ముగ్గురిని రిమాండ్కు తరలించడంపై సిరిసిల్లలో తీవ్ర చర్చ నడుస్తోంది. కొత్త ప్రభుత్వంలో భూకబ్జాదారులపై పోలీసులు తీసుకుంటున్న చర్యలపై ప్రజల్లో సానుకూలత వ్యక్తం అవుతుంది. మరోవైపు భూ కబ్జాదారుల గుండెల్లో పోలీసుల చర్యలు గుబులు రేపుతున్నాయన్న చర్చ సర్వత్రా వినిపిస్తోంది.

# కోడ్ కూసింది..ఉల్లంఘిస్తే కఠిన చర్యలు..

**(మొదటి పేజి తరువాయి)**

నిర్వహించడమే కోడ్ యొక్క ఉద్దేశం. దీంతో రాజకీయ పార్టీలు, ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు ఎన్నికల సంఘం మార్గదర్శకాలను పాటించాల్సి ఉంటుంది. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ను అతిక్రమించిన వారిపై చర్యలు తీసుకునే అధికారం ఈసీకి ఉంటుంది. శనివారం ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసిన సమయం నుండి ఫలితాలు వచ్చే వరకు కోడ్ అమలులో ఉండనుంది.ఒక వ్యక్తి సగటున 50 వేల లోపు మాత్రమే తీసుకు వెళ్లడానికి అనుమతి ఉంటుంది అంతకుమించి నగదు తీసుకువెళ్తే అందుకు సంబంధించిన ధ్రువపత్రాలను తప్పనిసరిగా వెంట ఉండాలి లేనిపక్షంలో ఆ నగదును సీజ్ చేస్తారు. ఎన్నికల నియమావళి అమలులో ఉండడంతో రాజకీయ పార్టీల కార్యకలాపాలు, వారు చేసే ఖర్చులపై నిఘా ఉండనుంది. లోక్సభకు పోటీ చేసే అభ్యర్థులు 95 లక్షలు, అసెంబ్లీకి పోటీ చేసే అభ్యర్థులు 45 లక్షలు ఖర్చు చేసేందుకు ఎన్నికల సంఘం అనుమతి ఇచ్చింది. ఈ పరిధి దాటి ఖర్చు చేసే అభ్యర్థి గెలిచిన పదవి కోల్పోవాల్సి వస్తుంది. ఈ సమయంలో ప్రభుత్వాలు ప్రజా ఆకర్షక పథకాలు ప్రకటించరాదు.

**పోస్టర్లు.. ఫ్లెక్సీలు తొలగింపు..**

నిబంధనల మేరకు షెడ్యూల్ వెలువడిన తర్వాత మూడు రోజులలోపు ప్రభుత్వ కార్యాలయాలు, పబ్లిక్ ప్రైవేట్ స్థలాలలో ఫ్లెక్సీలు, బ్యానర్లు, పోస్టర్లను తొలగించాల్సి ఉంటుంది. ఎన్నికల కోడ్ రావడం తో ఈసీ నియమాలను అమలు అమలు చేస్తున్నారు అధికారులు. పెద్దపల్లి పట్టణంలో ఆది వారం పలు ప్రదేశాలలో ఉన్న ఫ్లెక్సీలను బ్యానర్లను గోడలపై రాతలను తొలగించారు.

**సరిహద్దులలో చెక్ పోస్ట్ లు.. విస్తృత తనిఖీలు..**

ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేస్తున్నారు. పక్కా ప్రణాళికలతో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు ముందుకు వెళుతున్నట్లు రామగుండం కమిషనర్ ఎం శ్రీనివాస్ తెలిపారు.



ఎన్నికల సమయంలో ప్రజలను ప్రలోభాలకు గురి చేసేందుకు నగదు మద్యం పంపిణీ కి అడ్డుకునేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు . జిల్లా సరిహద్దులలో చెక్ పోస్ట్ లు ఏర్పా టు చేసి ఇతర ప్రాంతాల నుండి జిల్లాలోకి అక్రమ మద్యం, నగదు రవాణా చేయకుండా చెక్ పోస్ట్ ల వద్ద విస్తృత తనిఖీలు నిర్వహిస్తామన్నారు. రౌడీ షీటర్లు, గత ఎన్నికలలో కేసుల్లోని నిందితులను బైండోవర్ చేసి వారి కదలికలపై నిఘా ఉంచనున్నట్లు కమిషనర్ తెలిపారు కమిష నరేట్ వ్యాప్తంగా లైసెన్స్ కలిగి ఉన్న ఆయు ధాలను స్థానిక పోలీస్ స్టేషన్ లో డిపాజిట్ చేయాలని తెలిపారు.

# రజాకార్ల రాక్షస పాలనను కళ్లకు కట్టినట్లు చూపిన సినిమా రజాకార్

**- తెలంగాణ తెగువను, పటేల్ కృషిని తెలియజేసిన మూవీ - బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

నిజాం పాలనలో తెలంగాణ ప్రజలు పడ్డ బాధలను, గోసను కళ్లకు కట్టినట్లు చూపిన సినిమా "రజాకార్' అని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ అన్నారు.కరీంనగర్ లో రజాకార్ సినిమాను థియేటర్లో చూసిన సందర్భగా మాట్లాడుతూ నిజాం నియంత, రజాకార్ల రాక్షసత్వ పాలనపై తెలంగాణ ప్రజలు చేసిన పోరాటాల చరిత్రను అద్భుతంగా తెరపై చూపించారు. నిజాం పాలన నుండి తెలంగాణ ప్రజలకు విమోచన కల్పించి మనమంతా స్వేచ్ఛా వాయువులు పీల్చుకునేలా చేసిన ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయి పటేల్ చేసిన క్రుషి మరువలేనిది. ఈ వాస్తవాలను నేటి తెలంగాణ ప్రజలకు తెలియజేయాలనే మంచి ఉద్దేశంతో ఎన్ని ఇబ్బందులు ఎదురైనా, ఎన్ని అవరోధాలు కల్పించినా వాటిని అధిగమించి సినిమాను అత్యద్భుతంగా తీసి ప్రజలకు చూపిస్తున్న దర్శక, నిర్మాతలు యాట సత్యనారాయణ, గూడూరు నారాయణరెడ్డిలకు నిజాంగా హ్యాట్సాఫ్.. చాకలి ఐలమ్మ చేసిన పోరాటాలను కళ్లారా చూపించాం. పరకాల, గుండ్రాంపల్లి వంటి గ్రామాల ప్రజల పోరాట స్పూర్తిని ఈ సినిమాలో చూపించారు అని అన్నారు. కశ్మీర్ ఫైల్స్ సినిమాను చూశాక 'రజాకార్' లాంటి సినిమా తీయాలనే ఆలోచనను నిర్మాత గూడూరు నారాయణరెడ్డితో నేను పంచుకున్నా అనుకున్నదే తడవుగా దర్శకుడు యాట సత్యానారాయణతో స్క్రిప్టును పూర్తి చేయించి ఎంత ఖర్చైనా వెనుకాడకుండా ఈ సినిమాను నిర్మించడం చాలా గ్రేట్ అని అన్నారు. సినిమా నిర్మాణం సమయంలో, ఆ తరువాత సినిమా విడుదల సమయంలో ఎన్ని కష్టాలు ఎదురైనా, ఆర్దికంగా ఇబ్బందులు పడ్డా వాటిని దాటుకుంటూ ఈ సినిమాను ప్రజలకు చేరవేయడం ఆనందంగా ఉంది. ఈ సినిమాలో ప్రతి ఒక్కరూ అద్భుతంగా నటించారు. ఖాసీంరజ్వీ, రాజిరెడ్డి, సర్దార్ పటేల్ పాత్రల్లో నటించారనే దానికంటే జీవించారని చెప్పొచ్చు. అందుకే మనస్ఫూర్తిగా సినిమా యూనిట్



సభ్యులందరికీ మనస్పూర్తిగా అభినందనలు తెలియజేస్తున్నా అని అన్నారు. పేరుకోసమో, డబ్బు కోసమో కాకుండా వాస్తవాలను, తెలంగాణలో నాడు ప్రజలు పడ్డ గోసను, ఆనాటి చరిత్రను తెలియజేయాలనే ఉద్దేశంతో కష్టాలను ఓర్చి సినిమాను నిర్మించిన దర్శక, నిర్మాతలకు నా ప్రత్యేక అభినందనలుఇప్పటికైనా కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్యకర్తలు ఆలోచించాలి. రజకార్ల వారసుల పార్టీ మజ్లిస్ తో చెట్టాపట్టాలేసుకుని తిరుగుతున్న కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల్లో ఇంకా కొనసాగుతారా? లేదా? ఆలోచించండి. అట్లాగే కేసీఆర్ తోపాటు రజాకార్ల పార్టీ అయిన మజ్లిస్ వారసులందరినీ పాతబస్తీలోని చార్మినార్ వద్ద రజాకార్ సినిమాను చూపించాలనీ అన్నారు.



# నేడు జగిత్యాలకు రానున్న ప్రధాని మోడీ

**(మొదటి పేజి తరువాయి)**

పర్యవేక్షించారు. జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ జిల్లా కేంద్రంలో వివిధ జిల్లాల నుంచి వచ్చిన అధికారుల కు సిబ్బందిని దిశా నిర్దేశం ప్రధాని పర్యటన బహిరంగ భద్రత కోసం 8 జిల్లా నుంచి 1600 మంది అధికారులు, సిబ్బందిని నియమించారు. బందోబస్తును సెక్టార్ లు గా విభజించి ఎస్పీలు అదరపు ఎస్పీ స్థాయి అధికారులను బాధ్యతలు అప్పగించారు. అధికారులు సిబ్బంది విధిగా గుర్తింపు కార్డులు ధరించాలని తమకు కేటాయించిన విధులను అప్రమత్తంగా నిర్వహించాలని, హెలి ప్యాడ్ వద్ద విధులు నిర్వహించే అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలని సమీపంలోని ఎవరికి అనుమతించరాదని సిబ్బందిని ఆదేశించారు. విధుల విషయంలో ఎలాంటి సందేహాలు ఉన్న సంబంధిత అధికారులను సంప్రదించాలన్నారు జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ సూచించారు.



# మాజీ కొత్తపల్లి ఎమ్మార్వో హైదరాబాద్ మాదాపూర్ ఇంట్లో సోదాలు

**- నిర్వహించిన కరీంనగర్ రూరల్ పోలీసులు**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

నకిలీ ధ్రువపత్రాలు సృష్టించడంతో పాటు బాధితుడి భూమిని ఆక్రమించిన కేసులో కరీంనగర్ జైలులో రిమాండ్లో ఉన్న కొత్తపల్లి మాజీ తహసీల్దార్ చిల్లా శ్రీనివాస్ ను శనివారం ఉదయం కోర్టు ద్వారా 48 గంటల పోలీసు కస్టడీకి తీసుకుని అదే రోజు కరీంనగర్ లోని శ్రీనివాస్ ఇల్లు, గెస్ట్ హౌస్లో సోదాలు నిర్వహించిన పోలీసులు పలు కీలక డాక్యుమెంట్లు స్వాధీనం చేసుకున్న విషయం విధితమే, అయితే ఆదివారం నాడు హైదరాబాద్ మాదాపూర్ లోగల తన మరో ఇంటిలో కూడా సోదాలు నిర్వహించి అక్కడినుండి కూడా కేసుకు సంబంధించిన పలు కీలక డాక్యుమెంట్లను స్వాధీన పరుచుకున్నారని కరీంనగర్ రూరల్ ఇన్స్పెక్టర్ ప్రదీప్ తెలిపారు.

# ఎన్నికల కోడ్. దృష్ట్యా ప్రజావాణి రద్దు

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని పార్లమెంట్ ఎన్నికల కోడ్ నేపథ్యంలో ఎన్నికలు పూర్తయ్యే వరకు ప్రజావాణి కార్యక్రమాన్ని నిలిపి వేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఎన్నికల కోడ్ ముగిసిన అనంతరం ప్రజావాణి కార్యక్రమాన్ని యథాతథంగా నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ అట్టి ప్రకటనలో వెల్లడించారు.

# దళితుల అభివృద్ధి, హక్కుల కొరకు పాటుపడతాను

## - మానకొండూర్ శాసన సభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ

**సూర్య, కరీంనగర్ ప్రతినిధి**



కార్పొరేటర్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంసాల శ్రీనివాస్, కిసాన్ నగర్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు కిసాన్‌నగర్ చర్చి ప్రతినిధులు మానకొండూర్ శాసన సభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ దంపతులను ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కవ్వంపల్లి సత్యనారా యణ మాట్లాడుతూ “చిన్ననాటి నుండి ఎంతో ప్రత్యేక మైన అనుబంధం కలిగిన ఈ ప్రాంతానికి రావడం చాలా ఆనందాన్ని కలిగిం చిందనీ, మరి నాకు వచ్చిన ఈ గొప్ప అవకాశాన్ని దళితుల అభివృద్ధి కొరకు వారి హక్కుల కొరకు శ్రమిస్తానని తెలిపారు. మామూలు మధ్యతరగతి కుటుంబంలో జన్మించినప్పటికీ కష్టపడి చదవడం వలన సమాజంలో ఒక స్థాయికి రావడం అలాగే ప్రజలకు సేవ చేయాలని తపనతో రాజకీయాల్లోకి రావడం జరిగిందని.. ప్రజలు కూడా చాలా గొప్పగా ఆదరించి మంచి మెజార్టీతో నాకు ఇచ్చిన విజయాన్ని వారి అభివృద్ధి కొరకే పాటుపడతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కిసాన్ నగర్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు సాంబయ్య , దరిపెల్లి క్రాంతి, సంపతి అశోక్ ,కల్లేపల్లి నవీన్ , మోదుం పల్లి అంజి ,కీర్తి సాయి, లింగంపల్లి శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఎస్.బి.ఐ లైఫ్ చేయూత

**సూర్య, హుజురాబాద్**



ఇటీవల అనారోగ్యంతో చెల్పూర్ గ్రామానికి చెం దిన అనుమాండ్ల భాస్కర్ రెడ్డి మృతి చెంద గా అతడు ఎస్.బి.ఐ లైఫ్ లో పాలసీ చేయడంతో అతని కుటుంబానికి ఎస్.బి.ఐ లైఫ్ ఆర్థికంగా చేయూతనందించినట్లు హుజురాబాద్ ఎస్.బి.ఐ లైఫ్ కార్యాలయ మేనేజర్ సుధాకర్ తెలిపారు. భాస్కర్ రెడ్డి ఎస్.బి.ఐ లైఫ్ లో స్మార్ట్ స్కాలర్ అనే పాలసీని తీసుకొని రెండు కిస్తీలు కట్టారని, కాగా ఇటీవల ఆయన మృతి చెందడంతో అతని కుటుంబానికి ఎస్.బి.ఐ లైఫ్ నుండి 5 లక్షల రూపాయల చెక్కును అందించినట్లు ఆయన తెలిపారు. ఇంతే కాకుండా ఆయన కంపెనీకి కట్టాల్సిన మూడు కిస్తీలను ఎస్.బి.ఐ లైఫ్ చెల్లిస్తుందని, పది లక్షల మెచ్యూరిటీ ఫండ్ ను పాలసీ గడువు ముగిసిన తర్వాత కుటుంబానికి అందిస్తుందని ఆయన తెలిపారు. పాలసీదారులకు మెరుగైన సేవలు అందిస్తూ దురదృష్టవశాత్తు ఎవరైనా పాలసీదారులు మృతి చెందితే వారి కుటుంబానికి ఎస్.బి.ఐ లైఫ్ అండగా ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.బి.ఐ లైఫ్ ఏజెన్సీ మేనేజర్ విష్ణువర్ధన్, అడ్వైజర్ మేకల అరవింద్, మృతుని సతీమణి అనుమాండ్ల సునీత తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరానికి భారీ స్పందన

**సూర్య, హుజురాబాద్**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో హైదరాబాద్ కు చెందిన మెడి విజన్ కంటి ఆసుపత్రి హుజురాబాద్ పట్టణంలో పెన్షనర్ భవన్ లో ఆదివారం నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య చికిత్స శిబిరానికి భారీ స్పందన లభించింది. ఈ ఉచిత నేత్ర వైద్య శిబిర%శి%లో 102 ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్స్, జర్నలిస్టుల కుటుంబాలు కంటి వైద్య పరీక్షలు జరుపుకున్నాయి. ఇందులో 9 మందికి కంటి ఆపరేషన్ కు నిర్ధారించి వారిని వెంటనే ఆసుపత్రి వారు హైదరాబాద్ కు తీసుకువెళ్లారు. మిగతా వారికి కంటి అద్దాలు, మందులను ఉచితంగా అందజేశారు. ఈ వైద్య శిబిరంలో నేత్ర వైద్యులు డాక్టర్ దీప్ సింగ్, టెక్నీషియన్స్ వాసు, సంతోష్, ఆర్గనైజర్స్ ఉదయ్, ఖలీద్ శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు ఎండి. ఉస్మాన్ పాష, కార్యదర్శి విష్ణుదాసు గోపాలరావు, ప్రచార కార్యదర్శి గంజి జయవర్ధన్, ట్రెజరర్ కోయల్ కార్ దుర్గాజీ, పి. గణపతి రెడ్డి, పి. లక్ష్మీనారాయణ, కే. శ్రీహరి, కాంతమ్మ, జిల్లా కార్యదర్శి కొమురవెల్లి సత్యనారాయణ తో పాటు పెన్షనర్లు, ఉద్యోగులు, జర్నలిస్టుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పిడుగు పాటుకు బర్రె మృతి

**సూర్య, వీణవంక**



అకాల వర్షానికి పిడుగుపాటుతో బర్రె మరణించిన సంఘటన వీణవంక మండల కేంద్రంలో చోటుచేసుకుంది. వీణవంక మండలంలోని వల్భాపూర్ గ్రామానికి చెందిన తాళ్లపెల్లి శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం.... రోజు లాగా సాయంత్రం బర్రెను దొడ్డిలో కట్టేసి వచ్చానని, భారీ ఉరుములతో ఒక్కసారి పిడుగు పడి సుమారు 50 వేల రూపాయల విలువ చేసే పాడి బర్రె అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. పాడిపరిశ్రమ మీద ఆధారపడిన కుటుంబం బర్రె మృతి తో దిక్కుతోచని స్థితిలో ఉన్నారని, ప్రభుత్వం, దాతలు ఎవరైనా కుటుంబాన్ని ఆదుకోవాల్సిందిగా పలువురు గ్రామస్తులు కోరుతున్నారు.

# పొదుపు సంఘాలు సహకార శక్తిని పెంచుతాయి

**సూర్య, హుజురాబాద్**



సమాజంలోని ప్రజల్లో సంఘటితంగా సహకార శక్తిని పొదుపు సంఘాలు పెంచుతాయని పొదుపు సమితి అధ్యక్షులు గోపు అజయ్ కుమార్, మాధవ పురుషుల పొదుపు సంఘం అధ్యక్షులు తొర్రి రవి లు అన్నారు. ఆదివారం హుజురాబాద్ పట్టణంలో మాధవ పురుషుల పొదుపు సంఘం పదవ వార్షిక మహాసభ జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పొదుపు ద్వారా కుటుంబాలకు ప్రయోజనం కలుగుతుందని, సంఘం పటిష్టంగా ఉంటే సభ్యుల ఆర్థిక సాంఘిక స్థితి మెరుగుపడుతుందని అన్నారు. సంఘ సభ్యులు అభయ నిధిలో ప్రతి ఒక్కరు చేరాలని, బృందాల వారీగా సంఘంలో లావాదేవీలు జరగాలని అన్నారు. పొదుపు సంఘంలో సభ్యులై ఇటీవల మృతి చెందిన ఆరుగురి కుటుంబ సభ్యులకు భీమా చెక్కులను అందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మహాసభలో సంఘం ఆదాయ, వ్యయాలను సభ్యులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కొలిపాక కార్తీక్, రాజు, ప్రవీణ్, పసుల స్వామి, అశోక్, మేకల మల్లయ్య, భరత్, రాజేంద్రప్రసాద్, నరేష్, ఘణకుడు మహేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

**అధ్యక్షులుగా రవి....**

మాధవ పురుషుల పొదుపు సంఘం అధ్యక్షులుగా తొర్రి రవి తిరిగి ఎంపికైనట్లు సమితి అధ్యక్షులు గోపు అజయ్ కుమార్ తెలిపారు.

# బీసీ కులాల కార్పొరేషన్ల ఏర్పాటును స్వాగతిస్తున్నం

## - బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్

**సూర్య, కరీంనగర్ ప్రతినిధి**



బీసీ కులాల కార్పొరేషన్ ఏర్పాటును స్వాగతిస్తున్నం, అన్ని కులాలకు కూడా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, కార్పొరేషన్లకు పాలకమండలి నియమించాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం జరిగిన రాష్ట్రం మంత్రి మండలి సమావేశంలో నూతనంగా 8 బిసి కార్పొరేషన్ల తీసుకున్న నిర్ణయాన్ని హర్షం వ్యక్తం చేశారు. ఇప్పటికీ బిసి కులాలలో కొనసాగుతున్న 11 కులాల బీసీ ఫెడరేషన్లను రద్దుచేసి వాటి స్థానంలో కార్పొరేషన్ గా మార్చాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆయనకు విజ్ఞప్తి చేశారు. అలాగే ఇదే సమయంలో బీసీలలో కార్పొరేషన్ లేని ఇంకా అనేక వృత్తి కులాలు ఉన్నాయని ఈ వృత్తి కులాలకు కూడా కార్పొరేషన్లు ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. అలాగే గతంలో కార్పొరేషన్ ఏర్పాటు చేసిన పాలక మండ్లను నియమించకుండా విస్మరించారని ప్రస్తుత ప్రభుత్వం అయినా బీసీ కులాలలో ఉన్నటువంటి కార్పొరేషన్లను అలాగే బిసి ఎంబీసీ కార్పొరేషన్ల ను పాలక మండల్లు నియమించి ప్రతి కార్పొరేషన్కు వందకోట్ల రూపాయల బడ్జెట్టు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తాజాగా సమగ్ర కుల గణన జీవో విడుదల చేయడం హర్షనీయమని బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బీసీల జనాభా లెక్కలు సేకరించేందుకు ఈ సర్వే ఎంతో ఉపయోగ పడుతుందని పేర్కొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు శుభాకాంక్షలు

**సూర్య, వీణవంక**



మనసును ప్రశాంతంగా ఉంచుకుని ఆనందంగా పరీక్షలు బాగా రాయాలని ఆల్ ది బెస్ట్ అంటూ బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు తన్నీరు హరీష్ రావు టీం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు అప్పని హరీష్ వర్మ పదో తరగతి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఆత్మ విశ్వాసంతో పరీక్షలు రాయాలని, మీరు చదువుకున్న పాఠశాలకు మంచి పేరు తెచ్చే విధంగా ఉపాధ్యాయుల కృషిని, మీ అమ్మానాన్నల ఆశయాలు నెరవేర్చాలని కోరారు. సకాలంలో పరీక్ష కేంద్రానికి హాజరై ఉల్లాసంగా, ఉత్సాహంగా పరీక్షలు రాయాలని విద్యార్థిని, విద్యార్థులను కోరారు.

# మహిళా కమిషన్ చైర్మన్ గా ఎన్నికైన నేరెళ్ల శారద గౌడ్ ఎన్నిక పట్ల హర్షం

**సూర్య, కరీంనగర్ ప్రతినిధి**



తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ గా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు నేరెళ్ల శారద గౌడ్ ఎన్నిక పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు ముత్యం శంకర్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు.కరీంనగర్ జిల్లాలోని రామడుగు మండలం జెడ్పిటిసి గా పనిచేసి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా పలు సేవలు అందించినటువంటి నేరెళ్ల శారద గౌడ్ సామాన్య గీతకుటుంబంలో జన్మించి అనేక పదవులను వీరి సేవలకు గుర్తించి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ ఇవ్వడం సంతోషాయకమని ఆయన పేర్కొన్నారు.వీరికి మహిళా కమిషన్ చైర్మన్ ఇవ్వడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్ గౌడ్, దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు ఆయన ధన్యవాదాలు తెలిపారువీరు మహిళా కమిషన్ చైర్మన్ గా మహిళా సమస్యలపై స్పందిస్తూ మహిళలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను పరిష్కరిస్తారని, మహిళ లోకానికి అండగా నిలబడతారని ముత్యం శంకర్ గౌడ్ ఆకాంక్షించారు.

# రోడ్డుపై విరిగి పడిన చెట్టు

**సూర్య, హుజురాబాద్ రూరల్**

హుజురాబాద్ మండలం తుమ్మనపల్లి గ్రామ శివారులోని కరీంనగర్ – వరంగల్ ప్రధాన రహదారిపై ఆదివారం చెట్టు విరిగిపడింది. కాగా ఈ సంఘటనలో ఎవరికి ప్రమాదం జరగలేదు. తృటిలో ప్రమాదం తప్పిపోయింది. సంబంధిత అధికారులు స్పందించి వెంటనే రహదారిపై ఉన్న చెట్లు తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.



# కాంగ్రెస్ నాయకుడు సురేందర్ రెడ్డి కి పరామర్శ

**సూర్య, వీణవంక**

వీణవంక మండలం మల్లారెడ్డి పల్లె గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు సురేందర్ రెడ్డి గత కొంత కాలంగా అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్నారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు సుగుణకర్ రెడ్డి, కొమ్మిడి రాకేష్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఎల్లారెడ్డి, కొండల్ రెడ్డి, సంజీవ రెడ్డి లు ఆదివారం సురేందర్ రెడ్డి ని కలిసి తన ఆరోగ్య పరిస్థితి గురించి ఆరా తీశారు.



# రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు కోసం సమష్టిగా కృషి చేయాలి

**- పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి - కాంగ్రెస్‌లో చేరిన చింతలూరు,ఒడ్డెలింగపుర్ బీఆర్ఎస్ నాయకులు**

**సూర్య,రాయికల్**

రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు కోసం ప్రతి ఒక్కరు సమష్టిగా కృషి చేయాలనీ కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ,మాజీమంత్రి టీ.జీవన్ రెడ్డి అన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో ఆదివారం పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటి పర్తి జీవన్ రెడ్డి సమక్షంలో బీ అర్ ఎస్ పార్టీ రాయికల్ మండల మాజీ ప్రధాన కార్యదర్శి ఈదుల లక్ష్మణ్ కుమార్,చింతలూర్ కు చెందిన అంబేద్కర్ సంఘం నాయకులు కండ్లపల్లి నర్సయ్య,కదుర్ల నర్సయ్య,కదుర్ల వెంకటి, కండ్లపల్లి ఎల్లయ్య,రొండి కళ్యాణ్,ముక్కెర నర్సయ్యలు కాంగ్రెస్ పార్టీలో చేరగా, వారికి పార్టీ కండువా కప్పి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు కోసం కార్యకర్తలు,నాయకులు సమష్టిగా కృషి చేయాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు కొడిపెల్లి ఆంజనేయులు,నాయకులు నాగుల మహేష్, మోర్తాడ్ సాయి,సుతరి రంజిత్,బానోత్ రమేష్ నాయక్,సింగిల్ విండో డైరెక్టర్ అల్లాల అంజిత్ తదితరులు పాల్గొన్నారు.



## తాజా మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీలో చేరిక

**సూర్య బీర్పూర్**



బీర్పూర్ మండలం కండ్లపల్లి బిఆర్ఎస్ పార్టీకి చెందిన తాజా మాజీ సర్పంచ్ పర్వతం రమేశ్, వార్డు మెంబర్ పొలాస వెంకటేష్ మాజీ విఎస్ఎస్ చేర్మెన్ సామల గంగాధర్ వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు యువకులు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సమక్షంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాసర్తి రమేష్ వైస్ ఎంపీపీ లక్ష్మణ్ రావు ప్రచార కమిటీ సారధి గుడిసె జితేందర్ యాదవ్ నాయకులు చెట్ల శేఖర్ తొగిటి సురేందర్ మహంకాళి రాజన్న ఉరేడి రాజేందర్ , అనంతుల సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమానికి ముస్లిం విద్యార్థుల విరాళం

**సూర్య జగిత్యాల**



జగిత్యాల జిల్లాకేంద్రంలోని గుట్ట రాజేశ్వరస్వామి ఆలయం ప్రక్కన వున్న శివగాయత్రి అనాథ ఆశ్రమానికి పట్టణంలోని ప్రభుత్వ ఫోర్ట్ హైస్కూల్ లో చదువుతున్న ఉర్దూ మీడియం 8వ తరగతి విద్యార్థులు రూ. 5 వేలు విరాళం ఇచ్చినట్లు ఆశ్రమ నిర్వాహకులు సూరజ్ శివశంకర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థుల పాఠ్యాంశంలో భాగంగా శనివారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహ్మద్ సమీరోద్దిన్‌తో పాటుగా విద్యార్థులు ఆశ్రమాన్ని సందర్శించి రూ. 5 వేలు అందజేసి, వృద్దులకు పండ్ల పంపిణి చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల్లో చిన్న వయసులోనే సేవాభావం వుండటం హర్షణీయం అని విద్యార్థులను ఆశ్రమ నిర్వాహకులు సూరజ్ శివశంకర్ అభినందించారు. నవమాసాలు మోసి, కనిపెంచిన తల్లిదం డ్రులను రోడ్డుపై వదిలేసిపోతున్న ఈ రోజుల్లో అనాథలను చేరదీసి, ఆలనాపాలనా చూసుకుంటున్న ఆశ్రమ నిర్వాహకులు సూరజ్ శివశంకర్ ని ఉపాధ్యాయులు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో అస్మా కౌసర్, ఖాసియా ఫాతిమాలతో పాటు 8వ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ ఇంజనీరింగ్ విద్యార్థిని మృతి

**సూర్య జగిత్యాల**

జగిత్యాల రూరల్ మండలం అంతర్గాంకు చెందిన నాగులపల్లి అశ్విత (20) చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందింది. మృతురాలు హైదరాబాదులోని ప్రైవేట్ కాలేజీలో ఇంజనీరింగ్ రెండవ సంవత్సరం చదువుతుంది. రెండవ సెమిస్టర్ పరీక్షలు రాసి శివరాత్రి సెలవులకు స్వగ్రామానికి వచ్చినప్పటి నుండి పరీక్షలు బాగా రాయలేదని మానసికంగా బాధపడుతూ తన తండ్రి అనంత రెడ్డి తో చెప్పుకుంటూ బాధపడుతుండేది. ఈ క్రమంలో ఈ నెల 12 న పురుగుల మందు సేవించి ఆత్మహత్యా యత్నం చేయగా చికిత్స నిమిత్తం కరీంనగర్లోని ఒక ప్రైవేటు హాస్పిటల్లో చేర్పించగా అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందినట్టు మృతురాలి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు జగిత్యాల రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## కొడిమ్యాల ఎంపివోగా భాద్యతలు చేపట్టిన వాసవి

**- గతంలో పని చేసిన ప్రతి చోట ప్రశంశలు అందుకున్న వాసవి**

**సూర్య కొడిమ్యాల**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల నూతన ఎంపీఓ గా బాధ్యతలు చేపట్టిన తాడూరి వాసవి. గతంలో ఇక్కడ ఎంపివో గా విధులు నిర్వహించిన ప్రవీణ్ కథలాపూర్ కు బదిలీ అయ్యారు. నూతనముగా బదిలీ పై కొడిమ్యాల కు వచ్చిన ఎంపివో తాడూరి వాసవి ఇంతకు ముందు మల్యాల ఎంపివో గా భాద్యతలు నిర్వహించారు. మొదట గా 2007 సంవత్సరం లో పెగడపల్లి మండలం లోని వెంకట్ రావుపల్లి గ్రామం తో పాటు మండలం లోని పలు గ్రామాలలో గ్రామ పంచాయతీ కార్యదర్శి గా దాదాపు గా ఏడు సంవత్సరాలు విధులు నిర్వర్తించారు. ఉద్యోగ బదిలీ లో బాగంగా రాయికల్ మండలానికి బదిలీ అయి మండలం లోని పలు గ్రామాలలో ఐదు సంవత్సరాల పాటు గ్రామ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహించారు. మళ్ళీ బదిలీ లో బాగంగా 2019 సంవత్సరంలో మల్యాల మేజర్ గ్రామ పంచాయతీ ఈవో గ్రేడ్ వన్ కార్యదర్శిగా భాద్యతలు చేపట్టి విధులు నిర్వహించారు. 2021 సంవత్సరం ఫిబ్రవరి లో ఉద్యోగ రిత్యా ప్రమోషన్ తో హుజూరాబాద్ ఎంపివో గా భాద్యతలు చేపట్టి విధులు నిర్వహించారు. 2021 సంవత్సరం ఎప్రిల్ నెలలో బదిలీలో బాగంగా మల్యాల ఎంపివో గా భాద్యతలు చేపట్టి విధులు నిర్వహించారు. 2024 సంవత్సరం మార్చి పద్నాలుగోవ తేది రోజు బదిలీ లో బాగంగా కొడిమ్యాల ఎంపివో గా భాద్యతలు చేపట్టారు. వీరు గతంలో మల్యాల గ్రామ పంచాయతీ ఈవో గా విధులు నిర్వహించిన సందర్భం లో పల్లె ప్రకృతి వనం కార్యక్రమం లో మల్యాల మేజర్ గ్రామ పంచాయతీ కి జిల్లా స్థాయి ఉత్తమ గ్రామ పంచాయతీ అవార్డు వచ్చింది. మల్యాల ఎంపివో గా భాద్యతలు నిర్వహించినన సందర్భం లో మల్యాల మండలం లోని పలు గ్రామాలలో పల్లె ప్రకృతి కార్యక్రమం లో జాతీయ స్థాయి ఉత్తమ గ్రామ పంచాయతీ అవార్డులు జిల్లా స్థాయిలో మల్యాల, తాటిపల్లి, గొర్రెగుండం, గ్రామాలకు జిల్లా స్థాయి ఉత్తమ గ్రామ పంచాయతీ అవార్డులు రావడం జరిగింది. ఇలా పలు గ్రామాలకు ఉత్తమ గ్రామ పంచాయతీ అవార్డులు రావటానికి ఎంపివో తాడూరి వాసవి చేసిన కృషి ఎంతో ఉంది అని ఆయా గ్రామాల ప్రజలు వ్యక్తం చేశారు. కొడిమ్యాల ఎంపివోగా భాద్యతలు చేపట్టిన తాడూరి వాసవి మండలంలోని పలు గ్రామాలను అభివృద్ధి చేసే విధంగా విధులు నిర్వహించాలి అని పలు గ్రామ పంచాయతీ లకు ఉత్తమ గ్రామ పంచాయతీ అవార్డులు రావటానికి కూడా ప్రణాళికలు సిద్ధం చేసుకొని విధులు నిర్వహించాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు.

## నూతన గౌడ సంఘ కార్యవర్గం ఎన్నిక

**సూర్య, కోరుట్ల**



మోహన్ రావు పేట గ్రామంలోని గౌడ సంఘం నూతన అధ్యక్షునిగా ఎన్నుకోబడిన గుండవెని రాజలింగం, ఉపాధ్యక్షునిగా గుండెవేని రమేష్ అలాగే కార్యవర్గ సభ్యులు గుండవేని గణేష్, సింగం కాశీం, పొన్నం శ్రీనివాస్, గుండవేని మహేష్, కందుల మురళి, అంబటి లక్ష్మణ్,సంపతి వెంకటేష్ లకు గ్రామంలోని శ్రీరామ ఫంక్షన్‌హాల్‌లో సర్పంచ్ సరికెల్ల మల్లారెడ్డి ఆధ్వర్యంలో సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాడూరి ప్రసాద్, పూదరి నర్సయ్య, బలుగం రాయమల్లు,సరికెల్లా సోంబాబు,జాన శ్రీను, జవుడం రాజేందర్, మారంపెల్లి నవీన్, పూదరి నరేష్, పల్లెర్ల రాకేష్, వంచ రాకేష్, కారుకూరి రాజేశం,బలుగం రాజు,మునుగంటి నవీన్,ఓజల రవిలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## షాది ఖానా అభివృద్ధి పనులకు నిధులు మంజూరు

**సూర్య,కోరుట్ల టౌన్**



కోరుట్ల పట్టణంలో గల షాదీఖాన అభివృద్ధి కోసం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రె స్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు సూచన మేరకు తెలంగాణ ప్రభుత్వం 38 లక్షల నిధులు మంజూరు చేయడం జరిగింది. ఇట్టి నిధుల మంజూరు కోసం కృషి చేసిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు, కృష్ణారావులకు మైనార్టీ సోదరులు మహమ్మద్ జలీల్, మహమ్మద్ ఇలియాస్,అబ్దుల్ గఫార్, అబ్దుల్ ముజీబ్,అబ్దుల్ కరీం,అబ్దుల్ కాసిం, మహమ్మద్ ముజాహిద్‌లు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా షాది ఖానా అభివృద్ధి పనుల కోసం పలుమార్లు అధికారులకు, ప్రజాప్రతినిధులకు విన్నవించుకున్న ఎవరు పట్టించుకోలేదని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మైనార్టీలకు తగిన ప్రాధాన్యత నీస్తూ నిధులు మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్ర మంలో మైనార్టీ నాయకులు మహమ్మద్ జలీల్,మహమ్మద్ ఇలియాస్,అబ్దుల్ గఫార్, అబ్దుల్ ముజీబ్,అబ్దుల్ కరీం,అబ్దుల్ కాసిం, మహమ్మద్ ముజాహిద్ తదితరులు పాల్గొన్నారు.

## గుంతల రోడ్డు...వరుస ప్రమాదాలు

**సూర్య వెల్గటూర్**



రాయపట్నం కరీంనగర్ రాష్ట్ర రహదారి వెల్గటూర్ మండలం రాజక్కపల్లి సమీపంలో జగదేవపేట వెళ్లే మూల మలుపు సబ్ స్టేషన్ వద్ద కంకర క్రషర్లు,మేఘ కంపెనీ భారీ వాహనాల రాకపోకలతో రోడ్డు పాడైపోయి పెద్ద పెద్ద గుంతలు ఏర్పడడంతో వాహనదారులు వరుస రోడ్డు ప్రమాదలకు గురవుతున్నారు. దీంతో వాహవన దారులు ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని ఈ మార్గం గుండా ప్రయాణిస్తున్నారు. ఏళ్ల తరబడి ఈ రోడ్డుపరిస్థితి ఇలాగే కొనసాగుతున్న పట్టించుకునే నాథుడే కరువయ్యాడు . శనివారం అర్ధరాత్రి హైదరాబాద్ నుండి ధర్మపురి కి దైవదర్శనానికి వస్తున్న కారు ఈ గుంతలవద్ద అదుపుతప్పి పక్కనేఉన్న సబ్ స్టేషను విద్యుత్తు స్థంబానికి ఢీకొట్టి ప్రమాదానికి గురయ్యింది . ఇందులో ప్రయాణిస్తున్న పలువురికి గాయాలు కాcగా ఆసుపత్రికి తరలించారు . ఇలా ఎన్నో సార్లు ఈ స్థలంలో ప్రమాదాలు జరుగుతు న్నా ఇట్టి రోడ్డుకు శాశ్వత మరమ్మతులు చేపట్టక పోవడంపట్ల పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు . ఇప్పటికైనా ప్రజాప్రతినిదులు, అదికారులు పట్టించుకుని వెంటనే శాశ్వత మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు .

సూర్య
www.suryaa.com
పెద్దపల్లి
సోమవారం18 మార్చి 2024


# ఎన్నికలు స్వేచ్ఛగా, శాంతియుత వాతావరణం లో జరగాలంటే ముందస్తు ప్రణాళికలు అవసరం

**– సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించండి – రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాసులు**

**సూర్య-గోదావరిఖని:**



రాబోయే లోక్‌సభ ఎన్నికలు స్వేచ్ఛగా, శాంతియుత వాతావరణం లో జరగాలంటే ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకుని ఆ దిశగా ముందుకు వెళ్తేనే సాధ్యమవుతుందని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాసులు అన్నారు. ఈ మేరకు ఆదివారం ఇక్కడి కమీషనరేట్ కార్యాలయంలో ఎన్నికల చట్టాలు, ఎన్నికల ప్రవర్తనా నియమావళికి సంబంధించి రెండు జిల్లాల పోలీసు అధికారులకు ఎన్నికల శిక్షణ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ రాబోయే ఎన్నికలకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని, ఇందుకోసం అధికారులు, సిబ్బంది సిద్ధంగా ఉండాలని సూచించారు. అధికారులతో పాటు ప్రతి ఒక్కరు ఎన్నికల నియమావళి కి లోబడి పనిచేయాల్సి ఉంటుందని, ఎన్నికల విధుల్లో ఉన్న అధికారులు మోడల్ కోడ్ అఫ్ కండక్ట్ లో గల అంశాలు, ఎన్నికల బందోబస్తు, ఎన్నికల ప్రవర్తన నియమావళి, సిబ్బంది మోహరింపు, కేంద్ర బలగాలతో సమన్వయం తదితర అన్ని అంశాలపై అధికారులకు స్పష్టత ఉండాలి అన్నారు. ఎన్నికల నియమావళి పట్ల ఎటువంటి అవగాహనా రాహిత్యం లేకుండా, సందేహాలను నివృత్తి చేసేందుకు శిక్షణ ఇవ్వడం జరుగుతుంది అని తెలిపారు. ప్రతి ఎన్నికల సమయంలో కొత్త సవాళ్లు ఎదురవుతాయని ఎన్నికలు పారదర్శకంగా జరిగేందుకు పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు, వల్నరబుల్ పోలింగ్ ప్రాంతాల గుర్తింపు పట్ల స్పష్టత ఉండాలని, ఎన్నికల నిర్వహణలో పోలీస్ పాత్ర భద్రత దళాల మోహరింపు నామినేషన్ దాఖల నుండి ప్రచారం, పోలింగ్ రోజు నిర్వహణ తదితర అంశాలపై ముందస్తు ప్రణాళికలు చేసుకోవాలని సూచించారు. సమస్యత్మక, సున్నితమైన పోలింగ్ కేంద్రాల వద్ద ఎలా శాంతి భద్రతను పర్యవేక్షించాలి, ఎన్నికల నిర్వహణలో ఎదురయ్యే సవాళ్లు చేపట్టవలసిన ప్రత్యేక చర్యలు, ప్రత్యేక బందోబస్తు పై సీపీ పలు సూచనలు చేశారు. గత ఎన్నికల సంబంధిత నేర చరిత్ర ఉన్నవారు, రౌడీషీటర్లు, ఎన్నికల్లో శాంతికి విఘాతం కలిగించే వారి జాబితా సిద్ధం చేసుకొని వారికి కౌన్సిలింగ్ నిర్వహించి వారిని సంబంధిత అధికారుల ముందు బైండోవర్ చేయాలని చెప్పారు. ఎన్నికల సమయంలో జైలు నుండి బయటకు వచ్చిన వారి వివరాలు సేకరించి ట్రబుల్ మంగర్స్ పై నిఘా ఉంచాలని, వారిని పోలీస్ స్టేషన్ కు పిలిపించి కౌన్సిలింగ్ ఇవ్వాలని చెప్పారు. ఆయుధ లైసెన్స్ కలిగిన వారి వద్ద నుండి ఆయుధాలను డిపాజిట్ చేపించాలని, ఎన్నికల సమయంలో నగదు, మద్యం అక్రమ రవాణా, అనుమానిత వాహనాల తనిఖీ, పోలింగ్ స్టేషన్ల నిర్వహణ తదితర భద్రతా సంబంధిత అంశాలను సీపీ వివరించారు. ఇంకా ఈ సమావేశంలో రెండు జిల్లాలకు సంబంధించిన ఏసీపీలు, సిఐలు, ఎలక్షన్ సెల్ సీఐ, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీకి గజ్జలకాంతం చేసిన సేవలను గుర్తించి పెద్దపెల్లి ఎంపీ టికెట్ కేటాయించాలి

**సూర్య మంథని**

రాబోవు పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి పెద్దపెల్లి ఎంపీ టికెట్ గజ్జల కాంతం కు కేటాయించాలని, కాంగ్రెస్ పార్టీకి గజ్జల కాంతం చేసిన సేవలను గుర్తించాలని తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు సముద్రాల అజయ్, తెలంగాణ అంబే ద్కర్ యువజన సంఘం మంథని నియోజకవర్గం నాయకులు తోకల మల్లేష్ అన్నారు. ఆదివారం మంథని ప్రెస్ క్లబ్ ఆవరణలో తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి గజ్జల కాంతం విశిష్టమైన సేవలు అందించారని, ఆపద కాలంలో తెలంగాణ ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబుకు ఆయన అండగా నిలబడ్డారని గుర్తు చేశారు. గతంలో ఓ పార్టీకి చెందిన నాయకుడు శ్రీధర్ బాబును విమర్శిస్తే, ఆ విమర్శలను తిప్పి కోట్టిన ఏకైక నాయకుడు గజ్జల కాంతమే అని వారు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇప్పటికైనా మాదిగలకే టికెట్ కేటాయించాలని వారు తెలిపారు. గజ్జల కాంతం కు టికెట్ ఇస్తే ఖచ్చితంగా మేము ఐక్యంగా ఉండి అన్ని కులాల వారి వద్దకు వెళ్లి ప్రచారం చేసి ఆయనను గెలిపించుకుని తీరుతామని వారు విశ్వాసం వ్యక్తం చేశారు. పెద్దపల్లి పార్లమెంటు పరిధిలో మాదిగ సామాజిక వర్గానికి చెందినవారే ఓటర్లు ఎక్కువ సంఖ్యలో ఉన్నారు. మాదిగ సామాజిక వర్గం వ్యక్తి అయిన గజ్జల కాంతంకే టికెట్ కేటాయిం చాలని వారు డిమాండ్ చేశారు. ఆయనకు టికెట్ కేటాయించిన పక్షంలో దేనికైనా మేం సిద్ధమని వారు తీవ్రంగా హెచ్చరించారు. మాదిగలంతా ఒక్కటై గజ్జల కాంతం గెలుపుకు కృషి చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం పెద్దపెల్లి జిల్లా కన్వీనర్ మంథని లక్ష్మణ్, రాష్ట్ర ప్రణాళిక సంఘం కన్వీనర్ గజ్జెల ఆనందరావు, రాష్ట్ర కార్యదర్శులు సుద్దాల లక్ష్మణ్, గోశిక శంకర్,



తెలంగాణ ప్రజా సంఘాల పెద్దపల్లి జిల్లా కన్వీనర్ పొన్నం సత్తయ్య గౌడ్, తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుక్క చంద్రమౌళి, మహిళా నాయకురాలు కొంద్ర స్వరూప, ఆవారు లత, మాదిగ శక్తి జిల్లా కన్వీనర్ కల్లేపల్లి రవి, మాదిగ శక్తి జిల్లా నాయకులు కల్లేపల్లి సతీష్, రాచపల్లి సాగర్, సలిగంటి సతీష్, చొప్పదండి లక్ష్మణ్, చిలుక సతీష్, బాలకారి భూమయ్య, నాయకురాలు బింగి తార, గడ్డ కొమురక్క, నాయకులు ఎస్ఆర్ మల్లయ్య, మారంపల్లి నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

# వాల్ పోస్టర్లు, గోడ రాతలు తొలగింపు

**సూర్య-పెద్దపల్లి రూరల్**

కేంద్ర ఎన్నికల సంఘం లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించడంతో దేశ వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. ఎన్నికలు కోడ్ అమల్లోకి రావడంతో పెద్దపల్లి మండలంలోని అన్ని గ్రామాల్లో ఎంపీడీఓ శ్రీనివాస్, ఎంపీవో సుదర్శన్ ఆదేశాల మేరకు సిబ్బంది, పోస్టర్లకు తొలగింపు, గోడ పై రాసిన రాజకీయ నాయకుల పేర్లు చేర్పి వేశారు.



# హేమోఫిలియా వ్యాధి పై అవగాహన సదస్సు

**సూర్య మంథని**



పెద్దపల్లి హేమోఫిలియా చాప్టర్ తరుపున మంథనిలో హేమోఫిలియా వ్యాధిపై అవగాహనా సదస్సు ఏర్పాటు చేశారు. డాక్టర్లు బండి సుమన్, నవీన్, ఫిజియోథెరపిస్ట్ ఉదయ్ ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ సదస్సులో వారు మాట్లాడుతూ వంశ పారంపర్యంగా సంక్రమిస్తున్న ఈ వ్యాధిని ఎలా ఎదుర్కోవాలో, వ్యాధికి చికిత్స గురించి తెలియజేస్తూ ఫియోతెరపి యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి చాప్టర్ అధ్యక్షులు మురలీ కృష్ణ వొజ్జల, సెక్రటరి శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ హరీష్ లు పాల్గొని పెద్దపల్లి చాప్టర్ తరుపున కృతజ్ఞతలు తెలియజేసారు.

# ఎన్ఎస్ఎస్ శిబిరం ముగింపు

**సూర్య-పెద్దపెల్లి రూరల్**




మండలంలోని మారేడుగొండ గ్రామంలో ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం 50 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లతో ముగిసింది. ముఖ్య అతిథిగా ఏ ఎస్సై డి. రవీందర్రావు , కొండ రవి యాదవ్ (ఎన్ఎస్ఎస్ జాతీయ అవార్డు గ్రహీత) పాల్గొన్నారు. ఇందులో భాగంగా గాయత్రి విద్యాసంస్థల అధినేత అల్లంకి శ్రీనివాస్ మాట్లాడుతూ మనిషి కష్టపడితే డబ్బులు దాని అంతట అదే వస్తుందని, ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపు ద్వారా విద్యార్థులకు సమాజంలో నాయకత్వ లక్షణాలు అలవర్చుకుంటారని అన్నారు. ఇప్పటి యువకులు సోషల్ మీడియా (ఫేస్బుక్, ఇంస్టాగ్రామ్) ద్వారా చెడు దారిన పడుతున్నారని మంచి మార్గాన్ని వెళ్లాలని విద్యార్థులను సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ రవీందర్ రావు మాట్లాడుతూ విద్యార్థులు చెడు వ్యసనాలకు గురి కాకుండా దూరంగా ఉండమని సూచించారు. విద్యార్థులు సామాజిక సేవ,కార్మిక సేవ అలవర్చుకోవాలని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో రవి యాదవ్ మాట్లాడుతూ నేటి యువత చెడు మార్గంలో వెళ్లకుండా స్వామి వివేకానంద బాటలో నడిచి స్వార్థాన్ని విడిచి నిస్వార్థ సేవలో ముందుండాలని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లే ఆ ప్రతిఫలాలను ప్రజలకు చేర వేసే విధంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పనిచేయాలన్నారు. అనంతరం దేశభక్తి, ఎన్ఎస్ఎస్ సామాజిక గేయాలతో రవి యాదవ్ అలరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు కే. రమ్య,ఈశ్వర్ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ క్యాంపుకు రాకముందు సామాజిక సేవ మీద అవగాహన వచ్చిందని అన్నారు. ఎంఈవో,ఎంఆర్ఓ హెల్త్ ఎడ్యుకేటర్, శాతవాహన యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఈ మనోహర్ లకు, గ్రామ ప్రజలకు వాలంటీర్లు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందజేశారు మరియు వచ్చిన అతిథులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ ఏం ఏ సమద్, అధ్యాపకురాలు ఆమని , ఎన్ఎస్ఎస్ వాలంటరీస్ పాల్గొన్నారు.

# రోడ్డుకు అడ్డంగా విరిగిపడ్డ చెట్టు

**– ప్రయాణీకుల రాకపోకలకు తీవ్ర అంతరాయం**

**సూర్య ముత్తారం**



మంథని – ముత్తారం ప్రధాన రహదారి గుమ్మునూరు సమీపంలో ప్రధాన రహదారికి అడ్డంగా ఉన్న చెట్టు విరిగి రోడ్డుపై పడిపోయింది. దీంతో ఈ మార్గంలో ప్రయాణించే ప్రయాణికులకు, వాహనదారు లకు తీవ్ర ఆటంకం కలుగుతుంది. రోడ్డు పక్కన గల చెట్టుకు నిప్పు అంటుకొని మొదలు కాలి విరిగి పడిపోయినట్లు తెలుస్తున్నది. ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఆర్ అండ్ బి అధికారులు, స్థానిక పంచాయతీ అధికారులు స్పందించి వెంటనే చెట్టును తొలగించి, రాకపోకలకు అంతరాయం జరగకుండా చూడాలని ముత్తారం–మంథని మండల ప్రజలు కోరుతున్నారు.

# కాంట్రాక్టు కార్మికులకు వేసవికాలం దృష్ట్యా పని వేళలు మార్చాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ఆర్జీ–3 డివిజన్‌లో పనిచేసే కాంట్రాక్టు కార్మికులకు వేసవికాలం దృష్ట్యా పనివేళలు మార్చాలని సింగోణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న ఆదివారం ఆర్జీ–3 యాక్టింగ్ జిఎం నలజాల రాధాకృష్ణ కు వినతి పత్రం అందచేశారు. ఓసిపిలు, సిహెచ్ పి, తోటమాలి నర్సరీ, సివిక్ స్టోర్స్, లేబర్ సప్లై, సివిల్ తదితర వివాదాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు వేసవి కాలం సందర్భంగా పని వేళలు మార్చాలని, మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, తదితర సౌకర్యాలు కల్పించాలని వినతి పత్రం అందచేశారు.

# దేశ విచ్ఛిన్నకర శక్తుల కుట్రలకు ఎవరూ బలికావద్దు

## - కరీంనగర్ రెవెన్యూ డివిజనల్ అధికారి కుందారపు మహేశ్వర్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ఘనమైన సంస్కృతీ వారసత్వాలను కలిగి ఉన్న భారతదేశం యొక్క నిజమైన చరిత్రను ప్రతి ఒక్కరు అధ్యయనం చేయాలని కరీంనగర్ జిల్లా రెవెన్యూ డివిజనల్ అధికారి కుందారపు మహేశ ్వర్ పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక వాగీశ్వరీ డిగ్రీ కళాశాలలో ప్రజ్ఞాభారతి, జాతీయ సాహిత్య పరిషత్, సమాచార భారతి సంయుక్తంగా నిర్వహించిన "గంగలో విషనాగులు" పుస్తక పరిచయ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. రాజీవ్ మల్హోత్రా, విజయ విశ్వనాథన్ సంయుక్తంగా రాసిన "స్నేక్స్ ఇన్ ది గంగ" గ్రంథాన్ని డా.బొమ్మరాజు సారంగపాణి తెలుగులో 'గంగలో విషనాగులు' పేరుతో ప్రభావవంతంగా అనువదించారని, ఇది ప్రతి భారతీయుడు చదువదగ్గ పుస్తకమన్నారు. భారత జాతిని బలహీనపరచడానికి జాతీయంగాను, అంతర్జాతీయంగాను దేశ వ్యతిరేక శక్తులు చేస్తున్న కుట్రల గురించి ఈ పుస్తకంలో పొందుపర్చారని ఆయన వివరించారు. అటువంటి కుట్రలను





ఎప్పటికప్పుడు తిప్పికొడుతూ భారతజాతి అప్రమత్తంగా, సమైక్యంగా ఉండాలని ఆయన పేర్కొన్నారు. గ్రంథ రచయిత భారతదేశ చరిత్రలోని అనేక అంశాలను సాధికారికంగా నిరూపించారని ప్రశంసించారు.గంగలో విషనా గులు' పుస్తక రచయిత డా. బొమ్మరాజు సారంగపాణి మాట్లాడుతూ గంగ భారతదేశానికి ప్రతీక అని, విషనాగులు అంటే విచ్ఛిన్నకర శక్తులు అని, ఆ విచ్ఛిన్నకర శక్తులు మన సంస్కృతి మూలాలను దెబ్బతీసి, పరమ పావనమైన భారతదేశాన్ని విషతుల్యం చేయాలని చేస్తున్న ప్రయత్నాలను మనం బలంగా తిప్పికొట్టాలన్నారు. భారతదేశంలో చోటుచేసుకుంటున్న ప్రతి చిన్న అంశం శల్య పరీక్షకు గురిచేస్తున్న దుర్మార్గాలు నిరంతరం జరుగుతున్నాయన్నారు. భారతదేశంపై సంస్కృతి పరంగాను, సైద్ధాంతిక పరంగాను అంతర్జాతీయ విచ్ఛిన్నకర శక్తులు దాడి చేస్తున్నాయని, దేశానికి వ్యతిరేకంగా అతి పెద్ద యంత్రాంగం పనిచేస్తున్నదని, సామాన్యులకు ఈ విషయం తెలియదని, గంగలో విషనాగులు పుస్తకంలో ఈ విషయాలు సాధికారికంగా వివరించబడ్డాయన్నారు .భారతీయులను కులాలపరంగా మరింతగా విభజించి దేశాన్ని అనైక్యం చేసే సిద్ధాంతాలు వెలవడుతున్నాయని, వీటిని బలపర్చడానికి శత్రుదేశాలు నిధులు కూడా సమకూరుస్తున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.అమెరికా లాంటి దేశాల్లో రేసిజం సిద్ధాంతాన్ని ముందు పెడుతూ, దానికి మూలంగా భారతదేశంలోని కుల వ్యవస్థను చూపిస్తూ హిందూ మతాన్ని రూపు మాపడానికి తీవ్ర ప్రయత్నాలు జరుగుతున్నాయని వివరించారు. ప్రజ్ఞాభారతి చైర్మన్ డా.ఎల్. రాజభాస్కర్ రెడ్డి సభాధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో మహిళా డిగ్రీ కళాశాల పూర్వ ప్రధానాచార్యుల బూర్ల దక్షిణామూర్తి,ప్రాంత కార్యకారిణి సదస్యులు వడ్డి విజయ సారథి మాట్లాడారు.తదనంతరం నవ యుగ భారతి బాధ్యులు రాంపల్లి మల్లికార్జున్ రచించిన జాతి పునర్నిర్మాణ రథసారథులు పుస్తకాన్ని ఆర్. డి . వో కుందారపు మహేశ్వర్ ఆవిష్కరించారు.మల్లిఖార్జున్ పుస్తకం గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రజ్ఞాభారతి ప్రధాన కార్యదర్శి మందల నగేశ్ రెడ్డి,, జాతీయ సాహిత్య పరిషత్ అధ్యక్షులు గాజుల రవీందర్, సమాచార భారతి బాధ్యులు తడిగొప్పల శంకరయ్య, జె.సత్యనారాయణ రెడ్డి,వెచ్చ మురళి, కడార్ల విమల్ కుమార్,గంగాధర్, శ్రీకర్, పద్మశ్రీ, నీలగిరి అనిత,ఆదిమూలం విద్యాసాగర్, ఉట్కూరి రాధాకృష్ణ, తిరుపతి రావు,రమేష్ రెడ్డి, డా "భాగ్యరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## నా ఆలోచన నందనాలు - అభిరుచులు పుస్తక ఆవిష్కరణ

**సూర్య, జమ్మికుంట రూరల్**

జమ్మికుంట పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ లో ఆదివారం శ్రీ సరస్వతీ శిశు మందిర్ పూర్వ ప్రధానాచార్యులు పూజారి సాంబయ్య వ్రాసిన పుస్తక " నా ఆలోచనానందాలు - అభిరుచులు" పుస్తక ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ ముక్క రాజేశ్వరయ్య, చంద విశ్వనాథం దంపతులు అనేక మంది పుస్తకావిష్కరణ కార్యక్రమంలో పాల్గొని వారు మాట్లాడుతూ పూజారి సాంబయ్య 75 సంవత్సరాలు పూర్తి చేసుకుని సమాజంలో ఉన్నత విలువలు కలిగిన వ్యక్తి అని, జమ్మికుంటలో వేలాది మంది విద్యార్థిని, విద్యార్థులకు చక్కని విద్యతో పాటు సంస్కారాన్ని అందించారని, అలాంటి మహనీయుని మా గుండెల్లో పెట్టుకొని చూసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజేశ్వరయ్య, పూర్వ విద్యార్థులు, పూర్వాచార్యులు, హైతైషులు, పోషకులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## రజాకర్ సినిమాను చూసిన బిజెపి నాయకులు

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలోని అన్నపూర్ణ థియేటర్ లో ఆదివారం బిజెపి నాయకులు ప్రత్యేకంగా రజాకర్ సినిమాను చూశారు. మ్యాట్నీ షో లో హుజురాబాద్ ప్రాంతానికి చెందిన వందలాదిమంది బిజెపి కార్యకర్తలు, నాయకులు సినిమాను చూశారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ నిజాం, రజాకర్ల చరిత్రను సినిమాలో కళ్ళకు కట్టినట్లు చూపెట్టారని, చిత్రం అద్భుతంగా ఉందన్నారు. రజాకర్, నిజాంల అకృత్యాలు, ఆగడాల సన్నివేశాలు ప్రతి ఒక్కరినీ చలింప చేసే విధంగా ఉన్నాయని అన్నారు. నిజాం రజాకర్లకు వ్యతిరేకంగా పోరాటం చేసిన వాళ్లను గొప్పగా చూపెట్టారన్నారు. తెలంగాణలోని ప్రతి ఒక్కరు తప్పకుండా ఈ సినిమా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, హుజురాబాద్ అసెంబ్లీ కన్వీనర్ మాడ గౌతమ్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు గంగిశెట్టి రాజు, కట్కూరి అశోక్ రెడ్డి, కౌన్సిలర్ పైళ్ల వెంకటరెడ్డి, నాయకులు నల్ల సుమన్, మాసాడీ ముత్యం రావు, మెరుగు రాజిరెడ్డి, యాళ్ల సంజీవరెడ్డి, వొడ్నాల విజయ్, కిరణ్, శశిధర్, వాసు, కొలిపాక శ్రీనివాస్, సబ్బని రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం ను సన్మానించిన సదయ్య

**సూర్య, జమ్మికుంట రూరల్**



నూతనంగా రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన నాగరిగారి ప్రీతం ను బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మొలుగూరి సదయ్య ఆదివారం హైదరాబాద్ లోని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సన్మానించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అన్ని కులాలకు సామాజిక న్యాయం చేయాలనే ఉద్దేశంతో అన్ని కులాల వారికి ఆర్థికంగా, విద్యాపరంగా సాంఘిక పరంగా అభివృద్ధి పరచాలనే ఉద్దేశంతో అన్ని కులాలకు కార్పొరేషన్లు ప్రకటించడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ గా నాగరిగారి ప్రీతం ని నియమించిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి, సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రీతం కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ గా నియామకమైన సందర్భంగా రాష్ట్రంలోని దళితులందరికీ ఆర్థికంగా, సాంఘికంగా, విద్యాపరంగా అభివృద్ధిలోకి తీసుకురావాలని, హుజురాబాద్ నియోజకవర్గంలో దళిత బంధు రెండో విడత ఇవ్వడానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

## సంగీత, నాటక అకాడమీ చైర్మన్‌గా పుంజాల ఆలేఖ్య నియామకం హర్షణీయం

### - మున్నూరు కాపు సంఘం సెక్రెటరీ జెనెరల్ హరి ఆశోక్ కుమార్.

**సూర్య జగిత్యాల టౌన్**



తెలుగు విశ్వవిద్యాలయంలో నృత్య భోదకురాలిగా వేలాది మందికి నృత్య శిక్షణ ఇచ్చిన, తొలి మహిళా తెలుగు మహిళా విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ హొదా అందుకున్న పుంజాల ఆలే ఖ్యను తెలంగాణ రాష్ట్ర సంగీత నాటక అకాడమీ చైర్మన్‌గా నియామకం కావడం పట్ల తెలంగాణ మున్నూరు కాపు సంఘం రాష్ట్ర సెక్రెటరీ జేనెరల్ హరి ఆశోక్ కుమార్ తమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొమురెడ్డి విజయ్ ఆజాద్ రాష్ట్ర, జిల్లాల కార్యవర్గాల తరపున అభినందనలు తెలిపారు. ఆదివారం జగిత్యాలలోని పటెండ్ల వాడలో పుప్పాల నారాయణ, హరి నర్సయ్య పటేల్ స్మారక భవన్‌లో పుంజాల ఆలేఖ్య నియామకం పట్ల సంఘ ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ మాజీ కేంద్రమంత్రి పుంజాల శివశంకర్ మహనీయుడి తనయుడు ప్రముఖ సామాజిక వేత్త బీసీ కులాల అభివృద్ధికి కృషి చేస్తున్న డాక్టర్ పుంజాల వినయ్ కుమార్ సతీమణి పుంజాల ఆలేఖ్యకు నృత్య రంగంలో అప్పటి రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీతో జాతీయ అవార్డు పొందిన ఆలేఖ్య కు సంగీత,నాటక అకాడమీ చైర్మన్ పదవి ఇచ్చి గౌరవించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్ర మంలో జిల్లా నాయకులు పుప్పాల గంగాధర్, పి.హన్మంత్ రెడ్డి, బండారి విజయ్,తాడెపు రమణ, అడపా గంగారాం,వొడ్నాల జగన్, క్యాస రఘు నందన్ రెడ్డి,,మారిశెట్టి ఆశోక్,హరి రవీందర్,పుప్పాల నర్సింగా రావు, దిండిగాల విట్టల్, పుప్పాల కిశోర్ కుమార్,కొండెంగారి శ్రీధర్, మనోహర్ పటేల్, పుప్పాల విజయ, గంగం జలజ,తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేసిన యూత్ సభ్యులు

**సూర్య,రాయికల్**



మండలంలోని మైతాపూర్ గ్రామానికి చెందిన యంగ్ స్టార్ యూత్ సభ్యులు ఇబ్రహీంపట్నం మండలంలోని మిచ్చుమ్మ చారిటబుల్ ట్రస్టు లోని 13 మంది విద్యార్థులకు రూ.13వేల విలువ గల పాఠశాల యూనిఫామ్,షూ అందజేసి సేవా భావాన్ని చాటుకున్నారు. అనంతరం విద్యార్థులకు ఒకపూట భోజనాన్ని ఏర్పాటు చేసి ఉదారతను చాటారు.నిరుపేద విద్యార్థులకు తమ వంతు సహకారం అందించండం ఆనందంగా ఉందని యూత్ సభ్యులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు పురాణం భవాని,ప్రధాన కార్యదర్శి టేకు రాజు,యూత్ సభ్యులు లక్ష్మణ్, చంటి,విజయ్,శ్రీను,కనకయ్య పాల్గొన్నారు.

## ఎన్నికల కోడ్...వాహనాల తనిఖీ

**సూర్య, సెంటినరీ కాలనీ**



పార్లమెంట్ ఎన్నికల కోడ్ రావ డంతో వాహనాల తనిఖీలు ప్రారం భం అయ్యాయి. ఎంపీ ఎన్నికల కోసం కేంద్ర ఎన్నికల సంఘం ఎన్నికల కోడ్ ను అమలులోకి తెచ్చింది. దీంతో పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా పోలీసులు వాహనాల తనిఖీలు ముమ్మరం చేశారు. పలు ప్రాంతాల్లో చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేశారు. వాహనాలలో డబ్బులు తీసుకెళ్లరాదని ఆదేశాలు జారీ చేశారు. రూ.50 వేలకు మించి డబ్బులు తీసుకెళ్లితే సీజ్ చేసి సంబంధిత అధికారులకు పంపిస్తారని తెలిపారు.

## ఘనంగా ప్రారంభమైన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు.





**సూర్య,రాయికల్**

మండలంలోని ఇటిక్యాల గ్రామంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం నుండి వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈనెల 17 వ తేదీ నుండి మొదలుకొని 26 వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహించబడతాయని ఆలయ వ్యవస్థాపకులు, నిర్వాహకులు చెన్నమనేని విష్ణువర్ధన్ రావు,వంశీ వర్ధన్ రావు,ఆలయ అర్చకులు జగన్మోహన్ ఆచార్యులు,పాలకమండలి సభ్యులు తెలిపారు. ఈ నెల 17నుండి19వరకు అధ్యయనోత్సవాలు, 20న పుణ్యాహవాచనం, అంకురారోపణ, 21న ధ్వజారోహణ,గరుడ లగ్నం, బేరి పూజ, 22న స్వామివారి ఎదుర్కోలు,కళ్యాణం,అన్నదానము తులాభారం, 23న హోమము, బలిహరనము హనుమంత వాహన సేవ, 24న స్వామివారి డోలోత్సవం, దోపో ఉత్సవం, 25న జాతర మహోత్సవం, రథయాత్ర, 26న పూర్ణాహుతి ఏకాంత సేవతో వార్షిక బ్రహ్మోత్సవాలు ముగియను న్నట్లు ఆలయ నిర్వాహకులు, పాలకమండలి సభ్యులు తెలిపారు.

## వస్త్ర పరిశ్రమ సమస్య పరిష్కారానికి తుమ్మల హామీ

**- చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలిసిన సిరిసిల్ల సీపీఐ పార్టీ నేతలు**

**సూర్య, రాజన్న సిరిసిల్ల**

సిరిసిల్ల వస్త్ర పరిశ్రమలో నెలకొన్న సంక్షోభాన్ని త్వరలో పరిష్కరిస్తామని చేనేత జోలి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హామీ ఇచ్చినట్లు సిరిసిల్ల సిపిఐ నాయకులు తెలిపారు. ఆదివారం సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ సంక్షోభ నివారణకు సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కామ్రేడ్ కోణంనేని సాంబశివరావు ఆధ్వర్యంలో సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు చెందిన కార్మిక సంఘం, ఆసా ముల సంఘం, యజ మానుల సంఘం నాయ కులు చేనేత జోలి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావును కలి శారు. వస్త్ర పరిశ్రమ సంక్షోభ నివారణ కొరకు వెంటనే బకాయిలు విడుదల చేయాలని, ప్రభుత్వ ఆర్డర్లు



ఇవ్వాలని మంత్రిని కోరినట్లు సిపిఐ నాయకులు తెలిపారు. సిరిసిల్ల పవర్లూమ్ వస్త్ర పరిశ్రమ సంక్షోభం పై మంత్రుల బృందం సమీక్ష జరిపిందని, ఈ విషయాన్ని ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి దృష్టికి కూడా తీసుకు వెళ్లడం జరిగిందని తుమ్మల బదులు ఇచ్చినట్లు వారు వెల్లడించారు. ప్రస్తుతం సిరిసిల్ల పరిశ్రమ సంక్షోభంలోనికి వెళ్లడానికి ప్రధాన కారణం గత ప్రభుత్వాలు చేసిన తప్పిదాలేనన్న మంత్రి, కార్మికులను ఆదుకో వడానికి తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని వెల్లడించారన్నారు. రెండు రోజుల్లో ముఖ్యమంత్రితో సమావేశం జరిపి వెంటనే సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి తుమ్మల హామీని ఇవ్వడం జరిగిందని సిపిఐ నాయకులు వివరించారు. సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి గుంటి వేణు, లాల్ బహుట చేనేత పవన్ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి పంతం రవి, అజయ్,వేణు, ఎనగం దుల రాజు, యజమానుల సంఘం నాయకులు మండల సత్యం, వెల్లండి దేవదాసు,గోవిందు రవి,బూట్ల నవీన్ తదితరులు మంత్రిని కలిసిన బృందంలో ఉన్నారు.



## ఘనంగా మనోహర్ రెడ్డి జన్మదిన వేడుకలు.

**రాజన్న ఆలయం ముందు, కేక్ కట్ చేసి సంబరాలు.. అన్నదానం.**

**సూర్య వేములవాడ టౌన్**

బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏనుగు మనోహర్ రెడ్డి జన్మదిన వేడుకలు రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. మనోహర్ రెడ్డి మిత్రమండలి సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు రాజన్న ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, కోడే ముక్కులు చెల్లించారు. మనోహర్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామివారిని వేడుకున్నారు. అనంతరం రాజన్న ఆలయం ముందు టపాసులు పేల్చి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. స్వీట్లు పంపిణీ చేశారు. అన్నదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దీవెనలు నేను మనోహర్ రెడ్డి పై ఉండి, ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో బాగుండాలని, రాజకీయంగా ఎదగాలని వారు ఆకాంక్షించారు. నియోజకవర్గంలో ఎవరికి ఎలాంటి ఆపద ఉన్న మంచి మనసుతో స్పందించే వ్యక్తి ఏనుగు మనోహర్ రెడ్డి అని కొనియాడారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, ఆయా గ్రామాల ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, వార్డు సభ్యులు, మిత్రమండలి సభ్యులు, యూత్ నాయకులు, తదితరులు ఉన్నారు...

## భూమి రిజిస్ట్రేషన్ చేయకుండా చంపుతానని బెదిరించిన వ్యక్తి అరెస్టు రిమాండ్ కి తరలింపు.

**- వేములవాడ డిఎస్పీ నాగేంద్రచారి**

**సూర్య వేములవాడ టౌన్**



భూ కబ్జాలకు సంబంధించిన సమస్యలపై,జిల్లాలో భూ కబ్జాలకు పాల్పడుతు ప్రజలని బయభ్రాంతులకు గురి చేస్తూ డబ్బులు డిమాండ్ చేసే వారి నేర ప్రవృత్తి ప్రజలు ధైర్యంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో,డిఎస్పీ కార్యాలయంలో లేదా సంబంధిత పోలీస్ స్టేషన్ లలో పిర్యాదు చేయవచ్చని వారి పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని డిఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ సిరిసిల్ల పట్టణానికి చెందిన రెడ్డవెని గోపి అనే వ్యక్తి సిరిసిల్ల పట్టణానికి చెందిన వోతరికారి సాయిలు అనే వ్యక్తి కి 2019 సంవత్సరం లో సంకేపల్లి శివారుల్లోని 43 గుంటల భూమిని అమ్ముతానాని డబ్బులు తీసుకొని 23.1/2 గుంటల భూమిని మాత్రమే సాయిలుకు రిజిస్ట్రేషన్ చేసి మిగతా 19.1/2 గుంటలు రిజిస్ట్రేషన్ చేయకుండా ఇబ్బంది కి గురి చేయగా,సాయిలు రెడ్డవెని గోపిని మిగిలిన భుమీ రిజిస్ట్రేషన్ చేయాలని లేదా ఇచ్చిన డబ్బులు తిరిగి ఇవ్వాలని అడుగగా రెడ్డవెని గోపి మళ్ళీ అడుగుతే చంతాను అని సాయిలు ని భేదరించగ సాయిలు వేములవాడ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయగా వేములవాడ పోలీస్ వారు గోపి పై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు వేములవాడ డిఎస్పీ గారు తెలిపారు.

## తంగళ్ళపల్లి మాజీ ఉపసర్పంచ్ పెద్దూరు తిరుపతిపై భూకబ్జా కేసు

**- అరెస్టు చేసి రిమాండ్ కు తరలించిన పోలీసులు**

**- భూ కబ్జాలపై ప్రజలు ధైర్యంగా ఫిర్యాదు చేయాలి**

**- సిరిసిల్ల డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**



భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకుని డబ్బులు డిమాండ్ చేసిన కేసులో తంగళ్ళపల్లి మాజీ ఉపసర్పంచ్ పెద్దూరు తిరుపతిని అరెస్టు చేసి రిమాండ్కు తరలించినట్లు సిరిసిల్ల డిఎస్పి చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. తంగాలపల్లి మండల కేంద్రానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ పెద్దురి తిరుపతి అనే వ్యక్తి పద్మ నగర్ గ్రామంలోని వేముల కనక నారాయణ, ఎల్ది రాజ్య లక్ష్మి , గాజుల లత యెక్క సర్వే నెంబర్ 247 లోని భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకొని వారి భూమిని వారికి రిజిస్ట్రేషన్ చేయడానికి బాధితులను బెదిరింపులకు గురి చేశాడని, వారి వద్ద నుండి భారీగా డబ్బులు డిమాండ్ చేశాడని డిఎస్పి తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు తంగాలపల్లి పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేయగా గతంలో లో కూడా పెద్దూరి తిరుపతి పైన అనేక క్రిమినల్, అక్రమ డబ్బు వసూళ్ల పాల్పడిన కేసుల్లో నిందితుడు గా ఉన్నట్టు తేలిందన్నారు. పెద్దూరి తిరుపతిని శనివారం అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించినట్లు డిఎస్పీ వెల్లడించారు. భూ కబ్జాలకు సంబంధించిన సమస్యలపై, భూ కబ్జాలకు పాల్పడుతు ప్రజలని బయభ్రాంతులకు గురి చేస్తూ డబ్బులు డిమాండ్ చేసే వారిపై ప్రజలు ధైర్యంగా జిల్లా పోలీస్ కార్యాలయంలోగాని,డిఎస్పీ కార్యాల యంలో గాని,సంబంధిత పోలీస్ స్టేషన్ లలో కూడా పిర్యాదు చేయవచ్చని డిఎస్పి తెలిపారు. భూకబ్జాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా డిఎస్పీ హెచ్చరించారు.

## తాడిచెట్టు పైనుండి పడి గీత కార్మికుడు మృతి

**సూర్య వేములవాడ టౌన్**

వేములవాడ రూరల్ మండలం ఎదురుగట్ల గ్రామానికి చెందిన పొన్నం పర్శయ్య(51)అనే గీత కార్మికుడు ఆదివారం ప్రమాదవశాత్తు తాటిచెట్టు నుంచి పడి మృతి చెందినట్లు గీత కార్మికులు తెలిపారు. ఆయన మృతితో గ్రామంలో విషాదం నెలకొంది. మృతుని కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా కుల వృత్తి ఉపాధితోనే జీవిస్తున్నాడు. వేములవాడ ఏరియా ఆసుపత్రి వైద్యులు పొన్నం పర్శయ్య మృతి చెందినట్లు నిర్ధారించారు. పోస్టుమార్టం నిమిత్తం సిరిసిల్ల ఆసుపత్రికి తరలించారు.



## రజాకర్ సినిమాను చూసిన బిజెపి నాయకులు

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణంలోని అన్నపూర్ణ థియేటర్ లో ఆదివారం బిజెపి నాయకులు ప్రత్యేకంగా రజాకర్ సినిమాను చూశారు. మ్యాట్నీ షో లో హుజురాబాద్ ప్రాంతానికి చెందిన వందలాదిమంది బిజెపి కార్యకర్తలు, నాయకులు సినిమాను చూశారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ నిజాం, రజాకర్ల చరిత్రను సినిమాలో కళ్ళకు కట్టినట్లు చూపెట్టారని, చిత్రం అద్భుతంగా ఉందన్నారు. రజాకర్, నిజాంల అకృత్యాలు, ఆగడాల సన్నివేశాలు ప్రతి ఒక్కరినీ చలింప చేసే విధంగా ఉన్నాయని అన్నారు. నిజాం రజాకర్లకు వ్యతిరేకంగా పోరాటం చేసిన వాళ్ల ను గొప్పగా చూపెట్టారన్నారు. తెలంగాణలోని ప్రతి ఒక్కరు తప్పకుండా ఈ సినిమా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, హుజురాబాద్ అసెంబ్లీ కన్వీనర్ మాడ గౌతమ్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు గంగిశెట్టి రాజు, కట్కూరి అశోక్ రెడ్డి, కౌన్సిలర్ పైళ్ల వెంకటరెడ్డి, నాయకులు నల్ల సుమన్, మాసాడీ ముత్యం రావు, మెరుగు రాజిరెడ్డి, యాళ్ల సంజీవరెడ్డి, వొడ్నాల విజయ్, కిరణ్, శశిధర్, వాసు, కొలిపాక శ్రీనివాస్, సబ్బని రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం ను సన్మానించిన సదయ్య

**సూర్య, జమ్మికుంట రూరల్**



నూతనంగా రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన నాగరిగారి ప్రీతం ను బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మొలుగూరి సదయ్య ఆదివారం హైదరాబాద్ లోని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సన్మానించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అన్ని కులాలకు సామాజిక న్యాయం చేయాలనే ఉద్దేశంతో అన్ని కులాల వారికి ఆర్థికంగా, విద్యాపరంగా సాంఘిక పరంగా అభివృద్ధి పరచాలనే ఉద్దేశంతో అన్ని కులాలకు కార్పొరేషన్లు ప్రకటించడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్గా నాగరిగారి ప్రీతం ని నియమించిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి, సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రీతం కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ గా నియామకమైన సందర్భంగా రాష్ట్రంలోని దళితులందరికీ ఆర్థికంగా, సాంఘికంగా, విద్యాపరంగా అభి వృద్ధిలోకీ తీసుకురావాలని, హుజురాబాద్ నియోజకవర్గంలో దళిత బంధు రెండో విడత ఇవ్వడానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

## పోచమ్మ దేవాలయంలో విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం

**సూర్య సిరిసిల్ల టౌన్**

సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని పద్మనగర్లో నూతనంగా నిర్మించిన పోచమ్మ దేవాలయంలో విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని పద్మనగర్ వార్డులో నూతనంగా నిర్మించిన పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. వేదమూర్తులైన బ్రాహ్మణోత్తముల సమక్షంలో నేటి ఉదయం నుంచి వివిధ ప్రతిష్ఠ వేడుకగా జరిగింది. అనంతరం వార్డులోని మహిళలు పెద్ద ఎత్తున అమ్మవారికి బోనాలు సమర్పించారు.మహిళలు నెత్తిన బోనాలు ఎత్తుకొని డప్పు చప్పుల మధ్య పురవీధుల గుండా ఊరేగుతూ దేవాలయానికి చేరుకొని ప్రత్యేక మొక్కలు చెల్లించుకున్నారు. మహిళలు భారీగా తరలిరాగా ఆ వీధి అంతా పోచమ్మ నామస్మరణలతో మార్మోగింది.



## బి.ఆర్.ఎస్ ప్రభుత్వ అభివృద్ధి...

# సంక్షేమ పథకాలే విజయానికి బాట..!

### - మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

**సూర్య, సెంటినరీ కాలనీ**

పదేండ్ల పాటు బీ.ఆర్.ఎస్ పార్టీ అధికారంలో ఉండగా చేపట్టిన అభివృద్ధి – సంక్షేమ పథకాలే రాబోవు పార్లమెంట్ ఎన్నికల్లో విజయానికి బాట వేస్తుందని మాజీ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు . కమాన్ పూర్ మండల కేంద్రంలోని సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఆదివరహ స్వామి దేవస్థానంలో స్వామి వారిని జడ్పీ చైర్మన్ పుట్ట మధు తో కలిసి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కమాన్పుర్, రామగిరి మండల కేంద్రాల్లో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షయైన ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కోసం ఆవిర్భావించిన పార్టీ కేసీఆర్ సారథ్యంలో రాజీలేని పోరాటం చేసి సాధించి ఒదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనం తరం ఏ లక్ష్యం కోసం తెలంగాణ సాధిం చుకున్నమో ఆ దిశగా ముందడుగు వేయడం జరిగిందన్నారు. వ్యవసాయమే జీవనాధారమైన తెలంగాణ ప్రాంతంలో సాగునీటి సమస్య పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టడం జరిగింద న్నారు. గోదావరి జలాలు వృధాగా బంగాళా ఖాతంలో కలుస్తుందని.. వాటిని ఒడిసి పట్టి తెలంగాణాను సస్యశ్యామలం చేసే బృహత్తర సంకల్పంతో కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ నికి శ్రీకారం చుట్టారు అన్నారు. బీ.ఆర్.ఎస్ ప్రభుత్వ పాలనలో సస్యశ్యామలమైన భూము లకు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఈ మూడు నెలల కాలంలోనే సాగు నీరందక పంటలు ఎండిపోయే పరిస్థితి నెలకొందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ముందు విద్యుత్ సమస్య తీవ్రంగా ఉందని ఆ సమస్యను కేసీఆర్ పట్టుదలతో పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టా



రన్నారు. బీ.ఆర్.ఎస్ ప్రభుత్వ హయాంలో సాగునీటి, విద్యుత్ కష్టాలు లేకుండా పంటలు సుభిక్షంగా పండేలా కృషి చేసిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందన్నారు. గతంలో ఊరూరా .. తాగు నీటి కోసం వీధుల్లో బిందెల కొట్లాట ఉండేదని , మిషన్ భగీరథ పథకం తో తాగునీటి సమస్య లేకుండా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రైతుబంధు , రైతు బీమా పథకాలతో పాటు మాతా శిశు కేంద్రాలు , కేసీఆర్ కిట్లు , ఆసరా పింఛన్లు , రెసిడెన్షియల్ పాఠశాలలు, మెడికల్ కళాశాల లు ఇలా ఎన్నో అద్భుత పథ కాలు రూపకల్పన చేసి ఆచరణలో అమలు చేసి న ఘనత కేసీఆర్ కే దక్కుతుందన్నారు. నేటికీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 100 రోజులు పూర్తయిం దన్నారు. ఇప్పుడేమో ఎన్నికల కోడ్ పేరిట హామీల అమలును తప్పించుకునే ప్రయత్నం చేస్తుందన్నారు. బీ.ఆర్.ఎస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి , సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడం తో పాటు కాంగ్రెస్ పార్టీ మోసపూరిత విధానాలను ఎండగట్టే విధంగా గ్రామాల్లో చర్చ పెట్టాలని కార్యకర్తలకు సూచించారు.

**జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ మాట్లాడుతూ...**

కాంగ్రెస్ పార్టీ మోసాల పునాదుల పైన పరిపాలన లోకి వచ్చిన పార్టీ కాంగ్రెస్ ముఖ్యమంత్రి ప్రభుత్వం లోకి రావడానికి 420 హామీలు చెప్పి ప్రజలను మోసం చేసి గద్దెనెక్కాడని, కొన్ని చానాల్లను కొనుక్కొని, ఈ ఆరు అమలు గాని హామీలను ప్రచారం చేస్తున్నారని, ఎన్నికల కోసమే బిసి కుల గణన అని తెర తీశాడన్నారు. ప్రభుత్వం దగ్గర పైసలు లేవు అంటున్న ముఖ్యమంత్రి, హామీ గాని ఆరు గ్యారంటీల ప్రచారం కోసం పేపర్ ప్రకటనల కోసం డబ్బులు ఎక్కడ నుంచి వస్తున్నాయో ముఖ్యమంత్రి ప్రజలకు చెప్పాలని, కెసిఆర్ పై కోపం తో లక్షల ఎకరాల పంటలను ఎండబె ట్టారని అన్నారు. మంత్రులు ఇసుక లారీలు పుట్ట మధు వి అని కాంగ్రెస్ పార్టీ నాయకులు అసత్య ప్రచారం చేస్తున్నారని, కానీ ఇప్పుడు బాజాప్తాగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోటోతో ఇసుక లారీలు నడుస్తున్నా యన్నారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ పార్టీ కమాన్ పూర్ మండల శాఖ అధ్యక్షులు పిన్ రెడ్డి కిషన్ రెడ్డి, వైస్ ఎంపీపీ ఉప్పరి శ్రీనివాస్ యాదవ్, జిల్లా నాయకులు ఇనగంటి రామారావు,పిట్ల గోపాల్, మాజీ జడ్పీటిసి మేకల సంపత్ యాదవ్, మాజీ వైస్ ఎంపీపీ కొట్టే భూమయ్య, మహిళా విభాగం మండల అధ్యక్షురాలు పొన్నం రాజేశ్వరి, ఎంపి టిసిలు కోలేటి చంద్రశేఖర్, గుడిసెల ఉమా సంపత్, మాజీ సర్పంచులు నీలం సరిత శ్రీని వాస్ తో పాటు బీ.ఆర్.ఎస్ పార్టీకి చెందిన మాజీ వార్డు సభ్యులు, గ్రామ శాఖ అధ్యక్షుడు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. రామగిరి మం డలం నుంచి జెడ్పీటీసీ మ్యాదరబోయిన శారద కుమార్, శంకేశి రవీందర్, పూదరి సత్యనా రాయణ, కాపురబోయిన భాస్కర్, బుర్ర శంకర్, గాజుల ప్రసాద్, కొండవేన ఓదెలు, కొండవేన ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎంపి, పిఎంపీల సమస్యల పరిష్కారానికి కృషి

### - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

### -ఆర్.ఎం.పి, పిఎంపీల కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్

**సూర్య రాజన్న సిరిసిల్ల**

ఆర్.ఎం.పి,పిఎంపీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. సిరిసిల్ల పట్టణంలోని ఆర్ఎంపి భవన్ లో ఆదివారం జరిగిన సిరిసిల్ల పట్టణ ఆర్ఎంపి,పిఎంపి కమ్యూనిటీ పారామెడికల్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకార కార్యక్రమంలో సిరిసిల్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ఆర్.ఎం.పి, పిఎంపీలు సమాజంలో ప్రజలకు తక్షణ వైద్యం అందడానికి కృషి చేస్తారని అన్నారు.మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఆర్ఎంపీ, పీఎంపీలు తమ వైద్య సేవల్లో కూడా మార్పు తీసుకువస్తూ ప్రజలకు మరింత చేరువవుతున్నారన్నారు. గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి ఉన్నప్పుడు ఆర్ఎంపీ,పిఎంపీలకు ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించి సర్టిఫికెట్ లు అందించిన విషయాన్ని గుర్తు చేశారు.ప్రస్తుత ప్రజా ప్రభుత్వంలో కూడా ఆర్ఎంపి పిఎంపీల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. సోనియాగాంధీ మిగులు బడ్జెట్ తో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇస్తే 10 సంవత్సరాలు పరిపాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని విమర్శించారు. రాష్ట్రాన్ని గత పాలకులు అప్పుల కుప్పగా మార్చినా, పేద ప్రజలకు సంక్షేమ పథకాల అందించడమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని వెల్లడించారు. ప్రజల భాగస్వామ్యంతో రాజన్న సిరిసిల్ల జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకుపోతామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్ పార్టీ నాయకులు గుండ్లపల్లి రామానుజం, ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆకు నూరి బాలరాజు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వైద్య శివప్రసాద్, యెల్లె లక్ష్మీనారాయణ,మ్యాన ప్రసాద్, వంద మల్లేశం గౌడ్, ప్రశాంత్ గౌడ్, సామల దేవదాస్,అడ్డ గట్ల శంకర్, నక్క నరసయ్య, నవీన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ నేత అక్రమంగా కబ్జా చేస్తున్న పార్కు స్థలాన్ని కాపాడండి

### ఎంపీ బండి సంజయ్ ని కలిసి వినతి పత్రం సమర్పించిన నీలోజి పల్లి వాసులు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ సిరిసిల్ల ప్రధాన రహదారిలో రోడ్డుకు ఆనుకుని ఉన్న పార్కు స్థలాన్ని స్థానిక కాంగ్రెస్ నేత, ముంపు గ్రామాల అధ్యక్షుడు రవీందర్ అధికార బలంతో అక్రమంగా కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నాడని నీలోజి పల్లి వాసులు కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ కు ఫిర్యాదు చేసి వినతిపత్రం సమర్పించారు. మిడ్ మానేర్ ముంపు గ్రామం నీలోజిపల్లి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీలో పార్కు స్థలాన్ని కేటాయిస్తే , ఆ స్థలంలో అక్రమంగా ప్లాట్ల నెంబర్ కేటాయించి పార్కు స్థలాన్ని కబ్జా చేయ డానికి స్థానిక కాంగ్రెస్ నేత ప్రయత్నిస్తున్నాడని , ఈ విషయంలో స్థానిక అధి కారులకు, ఆర్డీవోకు ఫిర్యాదు లు చేశామని, ప్రస్తుతం ఈ విషయంపై కోర్టులో కేసు కూడా వేశామని ఎంపీ బం డి సంజయ్ కి వివరించారు. ఇక్కడి పార్కు విషయంలో ఫిర్యాదులు చేసిన వారిపై కాంగ్రెస్ నాయకుడు రవీందర్ కక్షపూరితంగా వ్యవహరిస్తున్నాడని, అధికార బలంతో అక్రమ కేసు లు పెట్టించి భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని, తమ ప్రాణాలకు కూడా హాని ఉందని ఎంపీ బండి సంజయ్ దృష్టి కి నీలోజిపల్లి వాసులు ఫిర్యాదు చేశారు. దీనిపై స్పానుకూలంగా స్పందించిన ఎంపీ బండి సంజయ్ సమస్య పరిష్కారానికి తగిన కృషి చేస్తానని వారికి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.



## రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలి

### - జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అనురాగ్ జయంతి

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో జిల్లాలో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి అనురాగ్ జయంతి కోరారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆదివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఎన్ఐసీ హాల్‌లో ఎస్పీ అఖిల్ మహాజన్ తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రాజకీయ పార్టీల ప్రతినిధులు లేవనెత్తిన సందేహాలకు అధికారులు సమాధానం ఇచ్చారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కొత్తగా ఓటు నమోదు చేసుకో వాలంటే ఎవరూ ఆందోళన చెందవద్దని, ఏప్రిల్ 15 వ తేదీ వరకు నమోదు చేసుకునేందుకు అవకాశం ఉందని తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిన పకడ్బందీగా అమలు చేయడం జరుగుతుందని అన్నారు. తుది ఓటరు జాబితాలో ఎవరిదైనా ఓటు హక్కు లేకపోతే సంబంధిత బూత్ లెవెల్ ఎలక్టోరోల్ ఏజెంట్ రిటర్నింగ్ అధికారి దృష్టికి తీసుకు రావాలని సూచించారు. సమీకృత జిల్లా కార్యాల యాల సముదాయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని తెలిపారు. సి- విజిల్, 1950 నెంబర్, ఎన్జీఎస్పీకి వచ్చే ఫిర్యాదులకు సత్వర స్పందన అందిస్తామన్నారు. ఎవరైనా ఓటర్లను ప్రభావితం చేసేవిధంగా, ప్రలోభపెట్టే విధంగా చేస్తే సీ విజిల్ అప్లికేషన్ లో కంప్లైంట్ ఇవ్వ చ్చని, 100 నిమిషాల్లో కంప్లైంట్ ను పరిశీలించి, వెరిఫై చేసి పరిష్కారం చూపిస్తామని తెలిపారు. అలాగే రాజకీయ పార్టీల ప్రతినిధులు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా, సోషల్ మీడియాలో ప్రకటనలు ఇచ్చే విషయంలో జిల్లా సమీకృత కార్యాలయంలో డిపిఆర్ఓ నేతృతంలో ఏర్పాటైన ఎంసిఎంసి కి సమాచార ఇవ్వాలని, దాని అనుమతితో పబ్లిష్ చేయించు కోవాలని సూచించారు. కరపత్రాలు, పోస్టర్లపై కచ్చితంగా ముద్రించిన వారి పేరు, ఫోన్ నెంబర్ ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు.



### సోషల్ మీడియా విషయంలో జాగ్రత్తగా ఉండాలి

**ఎస్పీ అఖిల్ మహాజన్**



ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన నేపథ్యంలో రాజకీయ పార్టీల నాయకులు, యువత సోషల్ మీడియా వినియోగం విషయంలో జాగ్రత్తగా ఉండాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సూచించారు. విద్వేషాలు రెచ్చగొట్టేలా, ప్రజలను తప్పుదోవ పట్టించేలా వచ్చే ప్రకటనలు, చిత్రాలు షేర్ చేయవద్దని కోరారు. అనవసర మెసేజ్లు పెట్టి ఇబ్బందులకు గురి కావద్దని,యువత కేసులపాలై జీవితాలు నాశనం చేసుకోవద్దని పేర్కొన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు పూజారి గౌతమి, ఖీమ్యా నాయక్, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓలు రాజేశ్వర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# జీవితంలో ఎదగాలంటే క్రమశిక్షణతో కూడిన విద్య అవసరం

**- ఎంపీపీ కొత్త వినీత**

**సూర్య చిగురుమామిడి....**

ప్రతి విద్యార్థి కేరియర్ లో సక్సెస్ కావాలంటే క్రమశిక్షణతో కూడిన విద్య ఎంతో అవసరమని,ప్రతి విద్యార్థి చిన్నతనం నుండే ఉన్నతమైన లక్ష్యంతో ముందుకు వెళ్లాలని విస్డం హైస్కూల్ కమర్షియల్ కాదు కమిట్మెంట్ ఉన్న స్కూలు అని ఎంపీపీ కొత్త వినీత రెడ్డి,జెడ్పిటిసి సభ్యులు గీకురు రవీందర్ తెలిపారు.ఆహ్లాద్దకర వాతావరణం లో నాణ్యమైన విద్యను అందించడం అభినందనియమని అన్నారు. ఆదివారం మండల ంలోని బొమ్మనపల్లి గ్రామంలో విస్డం హై స్కూల్ 14వ వార్షికోత్సవ వేడుకల సంబరాలు అంబారా నంటాయి.ఈ సందర్భంగా వార్షికోత్సవ వేడుక లకు హాజరైన పలువురు మాట్లాడుతూ అందరికీ అందుబాటులో ఉండే విధంగా గ్రామీణ ప్రాంతంలో విశాలమైన స్థలంలో,ఆహ్లాదకరమైన వాతావరణంలో విస్డం హై స్కూల్ ను ఏర్పాటు చేయడంపై స్కూల్ యాజమాన్యాన్ని అభినంది ంచారు.విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించినప్పుడే భవిష్యత్తులో విజయం సాధిస్తారన్నారు.గ్రామీణ



ప్రాంతాల నుంచి పట్టణ ప్రాంతాల్లోకి వెళ్లి లక్షలాది రూపాయలు వెచ్చించి విద్యార్థులను చదివించడం కన్నా నాణ్యమైన విద్యను అందించాలని లక్ష్యంతో ఏర్పాటు చేసి అందరికీ అందుబాటులో ఉన్న ఇలాంటి స్కూల్లో చేర్పించలాన్నారు.విద్యతోపాటు నైతిక విలువలు వినయ విధేయతను కలిగి ఉండాలని విద్యార్థు లకు సూచించారు. విద్యార్థులు చదువును కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలని, ఖాళీ సమయంలో ఫోన్లతో కుస్తీ పట్టకుండా క్రీడల్లో పాల్గొని మాన సిక ఉల్లాసాన్ని పొందాలన్నారు. ప్రస్తుత పరిస్థి తులకు అనుగుణంగా మారుతున్న విద్యా ర్థుల మనస్తత్వాలను జాగృతి పరచే దిశగా సెలబ్రేషన్స్ నిర్వహిస్తున్నామని పాఠశాల యాజ మాన్యం తెలిపారు. వార్షికోత్సవ వేడుకల సంద ర్భంగా విద్యార్థులు చేసిన ఆట,పాట,మాట అందరిని ఆకట్టుకున్నాయి. ప్రముఖ యూట్యూబ్ స్టార్స్ రాకతో బొమ్మనపల్లి లో పండుగ వాతావరణం నెలకొంది.ఈ వార్షికోత్సవ వేడుకలలో సైదాపూర్, చిగురుమామిడి, హుస్నాబాద్ మండలాల ప్రజలు విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున హాజరై వేడుకలను తిలకించారు.ఈ కార్యక్రమంలోవిద్యార్థిని విద్యార్థులు చేసిన డ్యాన్స్ లు చాలా అద్భుతంగా తీర్చి దిద్దిన డ్యాన్స్ మాస్టారు మహేషుకు అభినందలు తెలిపారు. ముఖ్యంగా ఈ 14వ వార్షికోత్సవ వేడుకలలో పదవ తరగతి పిల్లలు దీపాలతో భగవంతుని పాట చేసిన పిల్లలకు డ్యాన్స్ మాస్టర్ మహేష్ కు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై బండి రాజేష్,స్కూల్ కరస్పాండెంట్ సంధ్య సంపత్,స్కూల్ ప్రిన్సిపాల్ నెల్లి శ్రీనివాస్,ఎంపీటీసీ సభ్యుడు మిట్టపల్లి మల్లేశం,ట్రస్మా గౌరవ అధ్యక్షుడు శేఖర్ రావు, ట్రస్మా అధ్యక్షుడు సంజీవరెడ్డి, సమ్మయ్య,బద్దిపడగ మల్లికార్జున్ రెడ్డి,ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు చట్ల సమ్మయ్య,తదితరులు పాల్గొన్నారు.

## పెరిక కార్పొరేషన్ ఏర్పాటు చేయడం అభినందనీయం

**- ముఖ్యమంత్రి, మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం**

**సూర్య, సెంటినరీ కాలనీ**



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పురగిరి క్షత్రియ పెరిక సమాజం కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేయడం అభినందనీయమని ఇది ఎంతో ప్రయోజనకరమని రామగిరి మండలం పురగిరి క్షత్రియ పెరిక సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి దొమ్మటి రవీందర్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా యువజన విభాగం మాజీ అధ్యక్షుడు బత్తుల రమేష్ అన్నారు. ఆదివారం రామగిరి మండలం సెంటినరీ కాలనీలో మండల పెరిక సంఘం ఆధ్వర్యంలో పెరిక కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పెరిక కార్పొరేషన్ సాధన సమితి కన్వీనర్ ముత్తినేని వీరన్నల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.. పెరిక కార్పొరేషన్ సమాజంలోని బీదవారికి ఎంతో ఉపయోగపడుతుందని కార్పొరేషన్ ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం పొందడం దీనికి విశేషంగా కృషి చేసిన పెరిక సంఘం నాయకులకు,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కి, మేనిఫెస్టో కమిటీ చైర్మన్, ఐటీ శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలపడం జరిగింది.ఈ కార్యక్రమం లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు శ్రీనివాసరావు, పెరిక సంఘం నాయకులు సందేల కుమార్, దుండె రాజేందర్, ఉగ్గే కుమార్, రామినేని రవి,పెరం గౌతం, దొమ్మటి కిరణ్, దొంగరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నాగేపల్లి చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు స్థల పరిశీలన

**సూర్య, సెంటినరీ కాలనీ**



నాగేపల్లి ప్రధాన చౌరస్తాలో రాజ్యాంగ నిర్మాత డా. బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయనున్నట్లు అంబేద్కర్ సంఘం నాయకులు గద్దల శంకర్, కొవ్వూరి బాణేష్ లు తెలిపారు. ఆదివారం నాగేపల్లి చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు స్థల పరిశీలన చేశారు. అనంతరం మాట్లాడుతూ... 2001 లోనే అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు దివంగత అంబేద్కర్ సంఘం నాయకులు బోగే రాజారామ్ ఆధ్వర్యంలో భూమి పూజ జరిపినట్లు తెలిపారు. రోడ్డు వెడల్పు అనంతరం మార్కింగ్ ఇస్తామని ఆర్ అండ్ బీ అధికారులు తెలిపారని, 20 ఏళ్ల తర్వాత విగ్రహ ఏర్పాటుకు మోక్షం లభించనున్నట్లు తెలిపారు. అన్ని పార్టీల నాయకులు రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డా. బీఆర్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు సహకరించాలని, ఆర్థికంగా తోడ్పాటు అందించాలని కోరారు. రోడ్డు నిర్మాణం పూర్తవగానే విగ్రహ ఏర్పాటు పనులు ప్రారంభిస్తామని తెలిపారు. వారి వెంట దళిత సంఘం నాయకులు బడికల శ్రీనివాస్, రేణికుంట్ల కొమురయ్య, కాదాసి రమేష్, బూడిద సమ్మయ్య, రామిండ్ల దుర్గయ్య కన్నూరి కైలాస్, మాతంగి కుమార్, నాగేపల్లి తాజా మాజీ సర్పంచ్ కొండవేన ఓదెలు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం రీజియన్ లో పర్యటించిన బొగ్గు మంత్రిత్వ శాఖ అడిషనల్ సెక్రెటరీ విస్మితా తేజ్

**-సింగరేణి జిడికె-5 ఉపరితల గనిని సీఅండ్ఎండి బలరాం తో కలిసి సందర్శన**





**సూర్య-గోదావరిఖని:**

కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ అడిషనల్ సెక్రటరీ విస్మితా తేజ్ ఆదివారం సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం తో కలిసి ఇక్కడి రామగుండం రీజియన్ లో విస్తృతంగా పర్యటించారు. ఇందులో భాగంగా ఇక్కడి జిడికెఓసి-5 ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టును సందర్శించి ముందుగా ప్రాజెక్టు ఆవరణలో మొక్కలు నాటారు. తదుపరి ప్రాజెక్టుకు సంబంధించిన క్వారీ వ్యూ పాయింట్ ను సందర్శించి ఉపరితల గనికి సంబందించిన మ్యాప్ ల ద్వారా క్వారీ లోని అండర్ గ్రౌండ్ గ్యాలరీలలోని పని స్థలాల్లో జరుగుతున్న పనులను అధికారులను అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్ లో చేపట్టబోయే ప్రణాళికలు, బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత, రవాణాకు సంబందించి వివరాలను అధికారులు ఆమెకు వివరించారు. జిడికె-5 ఉపరితల గని క్వారీ పని ప్రదేశాల్లోని కోల్ బెంచ్ లు, ఫైర్ ఫైటింగ్ విధానం గురించి చర్చించారు. ఈ సందర్భంగా సింగరేణి సిఅండ్ఎండి బలరాం నాయక్ బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత కు కంపెనీ చేపడుతున్న ప్రణాళికలు, రక్షణ పట్ల తీసుకుంటున్న ముందస్తు జాగ్రత్త చర్యలు, నూతన సాంకేతికత, భవిష్యత్తులో చేపట్టబోయే నూతన ఆవిష్కరణలు ఇతరత్రా విషయాలను కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ అడిషనల్ సెక్రటరీ విస్మితా తేజ్ కు వివరించారు. వీరి వెంట సింగరేణి డైరెక్టర్ ఎన్.వి.కె.శ్రీనివాస్, అర్జీ-1 జీఎం చింతల శ్రీనివాస్, అర్జీ-2 జీఎం ఎల్.వి.సూర్యనారాయణ, ఆర్జీ-3 జీఎం ఎన్.సుధాకర్ రావు, ఏపీఏ జీఎం కె.వెంకటేశ్వర్లు ఉన్నారు.

## ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం..

**సూర్య ఇబ్రహీంపట్నం**



ఇబ్రహీంపట్నం మండల ఆర్యవైశ్య సంఘ సమావేశాన్ని ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించారు. ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయడం పట్ల ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేస్తూ సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మెట్పల్లి పట్టణ అధ్యక్షులు మైలారపు రాంబాబు ఇబ్రహీంపట్నం అధ్యక్షుడు జక్క దయాకర్, గౌరవ అధ్యక్షుడు ఊటూరి ప్రదీప్ కుమార్, ఉపాధ్యక్షులు తాటికొండ రవితేజ, కోశాధికారి కల్లూరు రాజు పెద్ద సంఖ్యలో ఆర్యవైశ్య సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## టీపీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులుగా సమ్మయ్య

**సూర్య, హుజురాబాద్**

టీపీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులుగా హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని దమ్మక్కపేట గ్రామానికి చెందిన బొరగాల సమ్మయ్యను జిల్లా అధ్యక్షులుగా నియమించినట్లు సంఘ వ్యవస్థాపకులు సింగారం ప్రేమ్ కుమార్ తెలిపారు.

## ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరానికి విశేష స్పందన

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ పట్టణం భగతనగర్ లో శ్రీ సంహిత ఆయుర్వేద హాస్పిటల్ నందు ఆదివారం నిర్వహించిన ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఇట్టి శిబిరానికి అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని ఆయుర్వేద ఉచిత వైద్య సేవల్ని సద్వినియోగం వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా జాండు ఆయుర్వేద కంపనీ వారిచే ఉచిత బి ఎం డి ఎముకల సాంద్రత పరీక్ష నిర్వహించారు. వైద్యులు డా.రావనవేని ప్రభాకర్ , డా.సుశృత ప్రియదర్శిని గారలు దాదాపు 100 మందికి పైగా పరీక్షలు నిర్వహించి వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రియదర్శిని మాట్లాడుతూ దైనందిన జీవితంలో సరియైన ఆహారపు అలవాట్లు పాటించక పోవడం , సరియైన వాయాయం లేకపోవడం , బయటి ఆహార పదార్థాలకు అలవాటు పడటం, అధిక పని ఒత్తిడి ,మానసిక ఒత్తిడి కారణంగా అనేక వ్యాధులు వస్తున్నాయ ముఖ్యంగా వయసుతో నిమిత్తం లేకుండా వెన్ను నొప్పి,మెడ నొప్పి , డిస్క్ సమస్యలు , కీళ్ల వాటం , వివిధ రకాల కీళ్ల వ్యాధులు వస్తున్నాయన్నారు. వీటన్నింటికీ ఆయుర్వేదం లో అద్భుతమైన చికిత్స పద్ధతులు ఉన్నాయన్నారు. ప్రత్యేకమైన కేరళ పంచకర్మ వైద్యం అందుబాటులో ఉన్నాయనీ తెలిపారు ..డా.ప్రభాకర్ మాట్లాడుతూ వైద్య శిబిరానికి సహకరించిన జన్డు కంపనీ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్టు చెప్పారు. ఉచిత వైద్య శిబిరానికి హాజరైన ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఇట్టి ఇట్టి కార్యక్రమంలో శ్రీ రాజారెడ్డి, కరుణాకర్, రఘు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు జీవితంలో భాగస్వామ్యం కావాలి

**- మాజీ జెడ్పీటీసీ గంట వెంకటరమణారెడ్డి**

**సూర్య, సెంటినరీ కాలనీ**



క్రీడలు జీవితంలో భాగస్వామ్యం కావాలని మాజీ జెడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి అన్నారు. రామగిరి మండలం కలవచర్ల గ్రామానికి చెందిన చిట్టెంపల్లి మహేష్, సిరివెల్లి సామ్రాట్ మరియు వారి మిత్ర బృందం షటిల్ సంబంధించిన క్రీడా సామగ్రి కోసం జివిఆర్ సేనను సంప్రదించగా వెంటనే మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణారెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా వారు సానుకూలంగా స్పందించి షటిల్ ఆటకు సంబంధించిన క్రీడా సామాగ్రిని తెప్పించిన అనంతరం వారి సమక్షంలోనే జివిఆర్ సేన ముఖ్యులు మేకల మారుతి యాదవ్ చేతుల మీదుగా వారికి అందజేయడం జరిగింది. అనంతరం మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ క్రీడలు అనేవి జీవితంలో భాగస్వామ్యం అవ్వాలని, ఆటలు ఆడటం వల్ల ఆరోగ్యం బాగుండడం తో పాటు గెలుపు ఓటమిల స్ఫూర్తి వారిలో సాధించాలనే పట్టుదల, మానసికంగా దృఢంగా అవడం, మానవ సంబంధాలను పెంపొందించడంలో క్రీడలు ఎంతో ఉపయోగపడతాయి మరియు క్రీడలకు సంబంధించి యువతకు ఎల్లప్పుడు మా ప్రోత్సాహం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనవేన కుమార్ ,అంజి రాజు, మేండే రాజశేఖర్ పాల్గొన్నారు

## విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

**సూర్య, కోరుట్ల**



మండలంలోని సంగేమ్ గ్రామానికి చెందిన చిన్నరాయుడు(34) అనే వ్యక్తి విద్యుదాఘాతంతో ఆదివారం మృతిచెందినట్లు స్థానికులు, పోలీసులు తెలిపారు. వారి వివరాలు ప్రకారం గ్రామానికి చెందిన చిన్నరాయుడు తన స్నేహితులు కలిసి గ్రామ శివారులోని వాగులో కరెంట్ తీగలు వేసి చేపలు పడుతున్నారు. ప్రమాదవశాత్తు చిన్నరాయుడు నీటిలో పడగా విద్యుదాఘాతంతో మృతిచెందాడు. సంఘటన స్థలానికి చేరుకున్న ఎస్సై కిరణ్ పరిశీలించి, మృతుని బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

